THE ANDHRA PATRIKA, MADRAS.

ఉత్తమ శైవమత గ్రంథము
పండితారాధ్య చరిత్ర
వెల రు 5-0-0లు, ప్యాకింగ్ పోస్టేజి రూ. 1-5-0.
ఆంధ్ర గ్రంథమాల
పోస్టు బాక్సు 212, మదరాసు 1

ఆంధ్రపత్రిక

శ్రీమద్భగవద్గీత
గ్రంథకర్త
శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు
ఆరవ ముద్రణము
వెలరు 4-0-0 పోస్టేజి రు 0-10-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు 1

Regd No M. 1118 సంపుటం 38. సంచిక 122 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO గురువారం 2-8-1951 వెల 1 అణా.

కమ్యూనిస్టుప్రతిపాదనలనుఅంగీకరిస్తేనేతటస్థప్రాంతంపైసమాధానంసాధ్యం

పాకిస్తాన్ యుద్ధ ప్రచారమే నేటి విషమ పరిస్థితికి ప్రధాన కారణం

కాశ్మీర్ విషయంలో భారతదేశం ఎన్నటికీ వాగ్దానభంగం చేయదని కృష్ణమీనన్ ప్రకటన

లండన్, జూలై 31: పాకిస్తాన్‌పట్ల ఇండియా విజిగిషా భావాలను ఎన్నడూ పెంచుకొని వుండలేదని లండనులో ఇండియా హైకమిషనర్ శ్రీ కృష్ణమీనన్ నేడు పత్రికా విలేఖరులతో మాటాడుతూ స్పష్టంచేశారు.

అసలు ఏ దేశంతోగాని, ఎట్టి సమస్యలనుగాని సైనికబలాన్ని ఉపయోగించి పరిష్కరించుకోవడం అన్నది, ఇండియా విధానంకాదు అందులో పాకిస్తాన్‌తో అంతకన్నాను అని ఆయన వివరించారు.

పాకిప్రధాని లియాఖతాలీ ఆహ్వానానికి నెహ్రూ పంపిన సమాధానాన్ని గూర్చి పత్రికా విలేఖరులతో చర్చిస్తూ ఆయన పాకిప్రధాని ఆహ్వానం ఎట్లా మరతులను వివరిస్తున్నదో వివరించి, ఆ మరతులవల్లనే నెహ్రూ ఆహ్వానిని అంగీకరించదలేకపోయి, ఆ అంగీకరించడం అంటే సమాలోచనలకు ముందే తీగాదాను పరిష్కరించి, ఆ తర్వాత వాటినిమిత్తం బయలుదేరడం అని శ్రీ మీనన్ స్పష్టంచేశారు.

ఆ తర్వాతే ఆయన ఇండియా సైన్యాలన్ని ఎట్లా తగ్గించింది వివరించారు పాకిస్తాన్ సైన్యాలకు ఇండియా సరిహద్దులకు మధ్యనున్న దూరంకన్న పాకిస్తాన్ సరిహద్దులకు ఇండియా సైన్యాలకు మధ్యవున్న దూరం చాలా ఎక్కువ అని ఆ విలేఖరులకు శ్రీ మీనన్ విశదంగా చెప్పారు కాశ్మీరులో ఇండియా సైన్యాలు వున్నాయిగాని, అవి బ్రిటిష్‌వారి కాలంలో వున్నప్పటికి కంటే తక్కువగా వున్నాయి అదీ కాక ఈ సైన్యాలు అచ్చటకు కాశ్మీర్ ప్రభుత్వం తమ్ము దురాక్రమణనుంచి రక్షించవలసిందని, కాశ్మీర్ స్త్రీలమానాన్ని, శిశువుల ప్రాణాలను కాపాడవలసిని కోరి ఎప్పుడు మా త్రమే అచ్చటకు వెళ్లాయి. అయినా ఇప్పుడు ఆ సైన్యాలనుగూడా తగ్గిస్తూ వస్తున్నాం అని ఆయన వారికి తెలియజెప్పారు.

పోతే ఇప్పుడు ఇండియా పాకిస్తాన్‌ల మధ్య ఈ విపరీతస్థితి ఏర్పడటానికి పాకిస్తాన్‌లో జరుగుతున్న యుద్ధ సన్నాహాలేనని ఆయన అన్నారు ఇండియాలో అట్టి ప్రయత్నంగాని, అట్టి ప్రచారంగాని కనపించదు బ్లాక్ అవుట్లు, సైరన్ కూతలు, విమానదాడి రక్షణలు ఇవ్వేమీ లేవు. దేశంలో మరో దేశంమీద దాడిచేసేందుకు కల్పించే ప్రయత్నం ఏమీ జరగడంలేదు. మా ప్రజలకు ఇవిపట్టవు. రైతులు, భూసంస్కరణలు ఇవి మా ప్రజలు ఇప్పుడు బాగా పట్టించుకుంటున్నారు అని ఆయన చెప్పారు.

ఇండియాకు ముస్లింలపట్ల విరోధభావంలేదని ఆయన స్పష్టంచేశారు బెంగాలులో పూర్వరాజాపమంత్రి మహమ్మదీయుడు 4 కోట్లకు పైగా మహమ్మదీయులు మా దేశంలో ఇంకా వున్నారు అన్నారు. అదీకాక, దేశములో ఒకమూల ఎన్నికలు అంటూ పెట్టుకుంటూవున్న ఏదేశమైనా యుద్ధానికి దిగుతుందా? అని ఆయన విలేఖరులకు ప్రతిప్రశ్న వేసారు. నెహ్రూకు లియాఖతాలీఖాన్‌కు ఇచ్చిన ప్రత్యుత్తరాన్ని చూచిన ప్రతివారికి, అది ఒక యుద్ధోన్మాదికాక, శాంతికాముకుడు వ్రాసిన జవాబుగా కన్పిస్తుంది ప్రపంచంలో శాంతికాముల్లో నెహ్రూను మించినవారెవ్వరూ మాకు కన్పించరు కాశ్మీర్‌లో జనవాక్యం జరగకుండా చూడ్డామని ఇండియా ఎప్పుడూ భావించడంలేదు జనవాక్యాన్ని గూర్చిన వాగ్దానాన్ని ఇండియా కాశ్మీర్‌కు ఇచ్చింది ఆ వాగ్దానాన్ని పాలించి తీరుతుంది అని ఆయన అన్నారు

భారతదేశం ముందుగా యుద్ధానికి దిగదు

కేంద్ర పరిశ్రమలమంత్రి మహతాబ్ విస్పష్ట ప్రకటన

బొంబాయి, ఆగస్టు 1: ఇండియా పాకిస్తాన్‌ల మధ్య యుద్ధం సంభవించే అవకాశం లేదని కేంద్ర పరిశ్రమలమంత్రి శ్రీ హరికృష్ణ మెహతాబ్ అన్నారు

యుద్ధాన్ని గూర్చిన భయం రెండు దేశాల్లోను వున్నమాట నిజమే అయినా, దాన్ని ప్రారంభించడం అంటే అయిష్టం గూడా అంతకన్నా ఎక్కువగా వున్నదన్నారు ఏమైనా నెహ్రూ శాయకత్వంలో ఇండియా మాత్రం ముందుగా ఎన్నడూ యుద్ధానికి దిగదని ఆయన స్పష్టం చేశారు.

సమితి ఇచ్చిన హెచ్చరిక రెండు దేశాలను కొంత హద్దుల్లో వుండగలవనుకుంటున్నామని ఒక విలేఖరి అనగా ఇండియాకు అట్టి హెచ్చరికలు అనవసరమని శ్రీ మెహతాబ్ జవాబు చెప్పారు

తూర్పు పాకిస్థాన్‌లో జోరుగా యుద్ధ సన్నాహాలు

న్యూఢిల్లీ, జూలై 31: తూర్పు పాకిస్తాన్‌లో యుద్ధ ప్రయత్నాలు జోరుగా సాగుతున్నట్లువార్తలువస్తున్నాయి

ప్రభుత్వం చేసిన ఒక విజ్ఞప్తిని పురస్కరించుకొని కోటిల్లా మొదలైన ప్రాంతాలలో ముస్లింలు బహుళంగా సైన్యాలలో చేరుతున్నారు

అఖౌరాకు రోజు సైన్యం రైళ్లమీద వచ్చిచేరుతున్నట్లు వార్తలు వస్తున్నాయి ఇది తిప్పేరా జిల్లాలో ముఖ్యమైన రైలుకేంద్రం ఈ సైన్యాన్ని అస్సాం వైపుకు ఉరికిస్తున్నారు

అగార్తాలాలో పాకిస్తాన్ గూఢచారి ఒకడు అరెస్టు చేయబడ్డాడు అతనివద్ద త్రిపురాపటం ఒకటి, మరికొన్ని పత్రాలు దొరికినాయి

బహ్వాల్‌పూర్‌లో నేషనల్ గార్డులు

లాహోరు, జూలై 31 బహ్వాల్‌పూరు సంస్థానంలో గూడా నేషనల్ గార్డు ఉద్యమాన్ని ప్రారంభించాలని ఇచ్చటజరిగిన ఒక బహిరంగసభలో నిర్ణయించబడింది

కరాచీ స్త్రీ సభ

కరాచీ, జూలై 31 కరాచీ స్త్రీలు నేడు బేగం లియాకత్ అలీఖాన్ అధ్యక్షతనుమహా సభకైమై పాకిస్తాన్ పరిహద్దుల్లో ఇండియా సేవలను నిల్పాలని ఖండిస్తూ తీర్మానాలుచేశారు పాకిస్తాన్ ప్రభుత్వ ప్రధానకార్యదర్శి భార్య యీ తీర్మానాన్ని యీ సభలో ప్రతిపాదించింది. సభ స్థానికంగా ఒక పార్కులో జరిగింది పార్కుచుట్టు పోలీసు బందోబస్తు వుంది

నెహ్రూ జవాబు: రేపు పాక్ మంత్రివర్గం సమాలోచన

కరాచీ, జూలై 31 రేపు పాకిస్తాన్ మంత్రివర్గం సమావేశమై నెహ్రూ పంపిన ప్రత్యుత్తరాన్ని గూర్చి చర్చిస్తుంది.

నెహ్రూ ప్రత్యుత్తరాన్ని గూర్చి అధికార వర్గాలవారి భావం ఎట్లా వుందో తెలియకపోయినా, రాజకీయ వర్గాలవారుమాత్రం లియాఖతాలీ, నెహ్రూ ఆహ్వానాన్ని అంగీకరించకపోవచ్చునంటున్నారు. పాకిస్తాన్ పరిహద్దులనుంచి సైన్యాలను తీయకుండా ఆహ్వానాన్ని పంపితే, దాన్ని పాక్ ప్రధాని ఎట్లా అంగీకరించగలడని వీరు అంటున్నట్లు పాక్ ఆసోసియేటెడ్ ప్రెస్ సమాచారంవల్ల తెలుస్తున్నది

అమెరికా స్టేటుశాఖకు పాక్ సమాధానం

కరాచీ, జూలై 31: అమెరికా స్టేటుశాఖ పంపిన సందేశానికి పాకిస్తాన్ ప్రభుత్వం తన సమాధానాన్ని పంపింది. అయితే ఈ సమాధానంలో ఏమి వుందో తెలియదు

కెనడా రాయబారి ఆందోళన

వాషింగ్టన్, ఆగస్టు 1 ఇండియా పాకిస్తాన్‌ల మధ్య సంబంధాలు అధ్వాన్నమై పోతున్నందుకు ఇచ్చట కెనడా రాయబారి ఆందోళన వెల్లడించారు

ఈ పరిస్థితి గూర్చి ఆయన అమెరికా స్టేట్ శాఖ దూంప్రాచ్య కార్యదర్శి మేఫీతో సమాలోచనలుజరిపారు

కాశ్మీర్ ప్రభుత్వ ప్రకటన

శ్రీనగర్, జూలై 31 కాశ్మీర్‌లో గూడా బ్లాక్ అవుట్లు సైరన్ కూతలు మొదలైన పౌర రక్షణ వ్యవహారం నడుస్తున్నదని పాకిస్తాన్ రేడియో ప్రారంభించిన ప్రచారాన్ని కాశ్మీర్ ప్రభుత్వం నేడు ఖండించింది.

కేసాంగ్ సమావేశంలో ఉత్తర కొరియా ప్రతినిధుల హెచ్చరిక

టోకియో, ఆగస్టు 1 తటస్థ ప్రాంతం ఏర్పరచే విషయంలో తాముచేసిన ప్రతిపాదన అంగీకరించకపోతే కేసాంగులో సంభాషణలు విరమించవలసి వస్తుందని కమ్యూనిస్టు ప్రతినిధులు ఈ రోజున హెచ్చరించినట్లు తెలుస్తున్నది

38 వ అక్షాంశరేఖకు ఇరువైపులా కొంత ప్రాంతాన్ని తటస్థంగా పరిగణించాలని కమ్యూనిస్టులు ప్రతిపాదించారు

కేసాంగులో నేటి సంభాషణలు ఉదయం 11 గంటలకు ప్రారంభమైనవి సంభాషణలు రెండు గంటల 25 నిమిషాలసేపు జరిగిన తరువాత సమావేశాన్ని రేపటికి వాయిదా వేయడమైనది

నిన్నటి సమావేశంలో ఉభయ పక్షాలవారు తమ మొదటి ప్రతిపాదనలనే సమర్థిస్తూ ప్రసంగించారు వారి వైఖరిలో ఎట్టి మార్పులేదు

అమెరికా రాజీ ప్రయత్నం

వాషింగ్టన్, జూలై 31 కమ్యూనిస్టులు తిరిగి దురాక్రమణకు పూనుకోవరనే నమ్మకమైన విశ్వాసం కలిగినట్లయితే, 38 వ అక్షాంశరేఖ దిగువకు సైన్యాలు ఉపసంహరించడానికి అమెరికా అంగీకరిస్తుందని తెలుస్తున్నది. అంతిమంగా తటస్థప్రాంతపు సరిహద్దులు నిర్ణయించే నిమిత్తం ఉన్నతస్థాయిలో మరొక సమావేశం జరగాలనీ, ఆ సమావేశంలో కొరియానుండి విదేశాల సైన్యాలు ఉపసంహరించే విషయంపైకూడా చర్చించాలనీ అమెరికా ప్రతిపాదించవచ్చును

దక్షిణ కొరియా ప్రాతికూల్యం

వాషింగ్టన్, జూలై 31 కేసాంగులో ప్రస్తుతం జరుగుతున్న సంభాషణల ఫలితంగా ఏర్పడే పరిహద్దును దక్షిణ కొరియా గుర్తించదని దక్షిణ కొరియా విదేశాంగ మంత్రి ఈ రోజున ప్రకటించారు. ఇప్పటి యుద్ధ రంగానికి అనుసరణంగా తటస్థప్రాంతం ఏర్పరచి యుద్ధంవిరమించడానికి దక్షిణ కొరియా అంగీకరిస్తుందనీ అయితే రెండు నెలలలో యుద్ధ విరమణ సంధి జరుపుకోవాలనీ ఆయన చెప్పారు.

చైనా సైన్యాధిపతి ప్రకటన

హాంకాంగ్, జూలై 31 గత తొమ్మిది మాసాల పోరాటంలో 270,000 మంది సమితి సైనికులను కమ్యూనిస్టులు హతమార్చినట్లు కొరియాలోని కమ్యూనిస్టు సైన్యాధిపతి జనరల్ పెంగ్ తే హువాయ్ చెప్పినట్లు పెకింగు రేడియో నేటిరాత్రి ప్రకటించినది.

పాకిస్థాన్ సూచనలు: భారతదేశ నిరాకరణ

లండన్ వాషింగ్టన్లకు పాకిస్థాను హెచ్చరిక

కరాచీ, ఆగస్టు 1. పాకిస్థాన్ ప్రధాని చేసిన శాంతి సూచనలను భారత ప్రధాని పండిత నెహ్రూగారు నిరాకరించడంవల్ల ఉపద్రవకరమైన స్థితి యేర్పడినదని హెచ్చరిస్తూ పాకిస్థాన్ ప్రభుత్వము వాషింగ్టనుకు, లండనుకు, అధినివేశముల రాజధానులకు ఒక సందేశం పంపిందని పాకిస్థాను పత్రిక ఈవనింగ్ టైమ్సు ప్రకటించింది. ఈసూచనలను పాకిస్థాను జూలై 26 న పంపింది. జూలై 29 న భారత దేశము వాటికి సమాధానం పంపింది

గూఢచారుల అరెస్టు

అమృతసర్, ఆగస్టు 1 హిందూ పాధువుల వేషంలోఉన్న ఇద్దరువ్యక్తులను పాకిస్థాన్ గూఢచారులనే అనుమానంతో సివిల్ లైన్సు పోలీసువారు ఇవాళ అరెస్టుచేశారు.

ఇదికాక, సరిహద్దువద్ద మిలిటరీ అధికారులు వేరే ఎనిమిదిమంది పాకిస్థానీలను గూఢచారులని అరెస్టు చేశారు వారందరూ హిందూ-సిక్కు వేషాల్లో ఉన్నారట. కాని, వారి పేరు లేవీ ఇంకా స్ఫురపడలేదు.

దక్షిణ వియత్‌నామ్ గవర్నర్ దుర్మరణం

సైగాన్, జూలై 31: దక్షిణ వియత్‌నామ్ గవర్నర్ థాయ్‌నామ్‌శాబాంబు ప్రమాదంలోనో, దేశాంబు ప్రమాదంలోనో మరణించాడు. ఆయన కారులో వెళ్ళుతుండగా వియత్‌మిన్‌లు బాంబు విసిరారట.

ధరలు తగ్గి ఎక్కువగా నూలు బట్టలు సప్లయి అయ్యే అవకాశం

ఎగుమతికోటాలను మార్చేఆలోచన ప్రభుత్వానికి లేదు: బొంబాయి సమావేశంచర్చలు

బొంబాయి, జూలై 31 రాబోవు మాసాలలో చాల రకాల బట్టలధరలు తగ్గవచ్చునని, దేశంలో వినియోగానికి పుష్కలంగా బట్ట వుండడానికిగాను రాబోవు ఆరు మాసాలలో భారతప్రభుత్వంవారు ఎగుమతికోటా హెచ్చింపరని నేడు యిక్కడ తెలిసింది.

టెక్స్టయిల్ కంట్రోలు కమిటీ వారు నేడు ఇక్కడ శ్రీయుతార్జీదేశాయిగారి అధ్యక్షతన సమావేశమై దేశీయమార్కెట్ల అవసరాల దృష్ట్యా ఎగుమతులు తగ్గించేవిషయాన్ని చర్చించారు. బట్టల ఎగుమతివిధానం విషయమై ప్రభుత్వ ప్రతినిధులకును, వర్తకుల ప్రతినిధులకును సుస్పష్ట అభిప్రాయభేదం పొడకట్టినప్పటికి ప్రభుత్వంవారు దేశంలోని ధరలను యింకా తగ్గించవలసిన చున్నందువల్ల బట్టలఎగుమతి కోటా హెచ్చింపు వుండదను విషయం సుస్పష్టం చేయబడింది

ఈసభకు భారత ప్రభుత్వ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ మెహతాజీ, ఉపమంత్రి శ్రీ కర్మర్కరు, కార్యదర్శి వెంకట్రామను, టెక్స్టయిలు కమిషనరు శ్రీ టి స్వామినాథన్ జీ డి బిర్లా, లాలా శ్రీరామ్, కస్తూర్ భాయ్‌లాల్ భాయ్, నెవిల్లి వాడియా చందూలాల్ పరీఖ్, కృష్ణరాజ్ ధాకర్ సే గారలు హాజరైనారు

22 కోట్ల గజాలకు మించని ఎగుమతి

రాబోవు మూడుమాసములలో 22 కోట్ల గజాల ప్రతిమిల్లు బట్టలకంటె ఎక్కువ బట్టల ఎగుమతికి ప్రభుత్వంవారు అనుమతించ గూడదని సలహా యివ్వవలెనని కంట్రోలు కమిటీవారు నేటి సభలో నిర్ణయించినట్లు పి టి ఐ వారు తెలుపుతున్నారు

మిల్లులు ఎగుమతికై ప్యాక్ చేయదగినబట్ట వాటి ఉత్పత్తిలో 100 కి 20 వంతులుగా వుండటానికి అనుమతించాలని ప్రభుత్వంవారికి సలహాయివ్వ సభివారు నిశ్చయించారు ఇప్పుడిది ఎగుమతికై పాక్ చేయదగినబట్టఉత్పత్తిలో 100 కి 10 వంతులుమాత్రమే రాబోవు మూడుమాసాలలో 88 కోట్ల 50 లక్షల గజాల బట్ట ఎగుమతికి కేంద్రం చెరిపనని తెలుస్తున్నది.

అన్నింటికీ సిద్ధపడే బ్రిటన్ అబదాన్‌ను ఖాళీ చేయదల్చలేదు

బ్రిటిష్ న్యాయశాఖామంత్రి ఉద్ఘాటన: పర్షియా సమీపాననాల్గు బ్రిటిష్ డిస్ట్రాయర్లు

లండన్, జూలై 31: "మనం అబదాన్‌లో నిలబడతాము అట్లా నిశ్చయించుకొనటంలో దానివల్ల రాగల పర్యవసానాలన్నిటికీ సిద్ధపడినట్లు చెప్పవచ్చును" అని బ్రిటిష్ లార్డుచాన్సలర్ (న్యాయశాఖాధిపతి) లార్డు జోవిట్ నేటిరాత్రి లార్డ్స్ సభలో ఉద్ఘాటించారు.

బ్రిటిష్ ప్రభుత్వం పర్షియా నూనె గనులను పూర్తిగా ఖాళీ చేయదని ప్రధాని అట్లీ నిన్న కామన్స్‌లో చేసిన ప్రకటనను విపరీంచవలసినదని ప్రతికూలపక్షం నాయకుడు లార్డు శాలిస్బరీ కోరగా లార్డు జోవిట్ పై ప్రకటన చేశారు

విదేశాంగశాఖ ఉపమంత్రి లార్డు హెండర్సన్ చర్చలో పాల్గొంటూ, బ్రిటన్ ఒత్తిడి క్రింద సంప్రదింపులను జరపదలచుకోలేదు కాని సద్భావంతో జరపటానికి సిద్ధంగా ఉన్నాది పర్షియా ఆ భావాన్ని చూపిస్తుందనే ఆశిస్తున్నాము అని అన్నారు.

షెవ్రాన్, టెక్సర్స్, షెల్రన్, చీఫ్‌టేన్ అనే కాలుసు బ్రిటిష్ డెస్ట్రాయర్లు నేడు అబదాన్ సమీపముగా ప్రవహించే నదులు అరబ్ (యూఫ్రటీస్-టైగ్రిస్) నదిలో ప్రవేశించినవి అందులో మొదటిది ప్రస్తుతం అబదాన్ సమీపంలో నే నిలిచిఉన్న బ్రిటిష్ క్రూయిజర్ యూరియాలస్ పరసనే నిలబడ్డది మిగిలినవి నది పొడవునే పైకిపోయి బాస్రా (ఇరాక్)కు వెళ్లినవి గత యుద్ధానికి తరవాత పర్షియా సింధుశాఖలో బ్రిటిష్ నౌకాబలం ఇంతే ఎక్కువగా ఎన్నడూలేదు

అబదాన్ కర్మాగారం నేడు పూర్తిగా మూసివేయబడినది నూనె గని ప్రాంతాల్లో మార్షల్ లాను మరి రెండు నెలలపాటు పర్షియన్ పార్లమెంటు పొడిగించినది

మారిసన్ వాషింగ్టన్ ప్రయాణం

లండన్, జూలై 31: బ్రిటిషు విదేశాంగమంత్రి మారిసన్ సెప్టెంబరు రెండవ వారంలో వాషింగ్టన్ వెళ్ళి అమెరికా విదేశాంగమంత్రి డీన్ అచిసన్‌తోను ఇతర అమెరికా అధికారులతోను సంప్రదింపులు జరుపుతారని నేడు తెలియవచ్చింది. మారిసన్ అమెరికాలో ఒక వారంరోజులపాటు ఉంటారు విదేశీవ్యవహారాలకు సంబంధించిన సమస్యల నన్నిటినీ మారిసన్, అచిసన్‌తోను, ఫ్రాన్సు విదేశాంగమంత్రితోను చర్చిస్తారని తెలుస్తున్నది. వాషింగ్టన్ చర్చల కాలమునకు ఫ్రెంచి విదేశాంగ మంత్రిగా రాబర్టు షూమన్ ఉంటారో ఉండరో ఇంకా తెలియలేదు.

కొరియా వివాదశాంతి యుత పరిష్కారం

చైనావాంఛ అని జనరల్ ఘూటే ప్రకటన

టోకియో, ఆగస్టు 1: "కొరియా వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించాలనే చైనా మొదటినుంచి కోరుతున్నది" అని చైనా సైన్యాధిపతి జనరల్ ఘూటే ఈరోజున చెప్పారని పెకింగు రేడియో ప్రకటించినది

చైనా సైన్య వార్షికోత్సవ సందర్భంలో ప్రసంగిస్తూ ఆయన ఇంకా ఇలా చెప్పారు -

"సామ్రాజ్యవాద దేశాలు యుద్ధం విస్తృతం చేయడానికి ప్రయత్నించేస్తున్నది ఈ సమయంలో మన సాయుధ బలాలు పెంపొందించు కొనడానికి, పారిశ్రామిక వికేంద్రీకరణకొనడానికి మనం కృషి చేయవలసి ఉన్నది

చైనా అధ్యక్షుడు మావోసేటుంగు, జనరల్ ఘూటేలు 24 సంవత్సరం క్రిందట చైనా ప్రజా సైన్యాన్ని స్థాపించారు.

కొత్త అణుశక్తి పరిశోధనలకు అమెరికా నిర్ణయం

వాషింగ్టన్, జూలై 31 కొత్త అణుశక్తి పరిశోధనలు జరపటానికి అమెరికా నిశ్చయించుకున్నదని అమెరికన్ అణుశక్తిసంఘాధ్యక్షుడు డాక్టర్ గార్డన్ డీన్ నేడు ప్రకటించారు

ఆపరిశోధనలు ఎక్కడ జరిగేదీ ఆయన చెల్లడించలేదు కాని, అలూషియన్ దీవుల్లో జరుగుతవని ఇటీవల కొన్ని వదంతులు వ్యాపించినవి.

బ్రిటన్ తన అటంబాంబును పరీక్షించే చూడాలనుకున్నదనీ, దానికోసం అమెరికన్ పరీక్షాస్థలాలను ఇవ్వవలెనంటే దానికి సంబంధించిన కాగితాలను సవరించవలసి ఉంటుందనీ ఆయన తెలియజేశారు

అణు అస్త్రాలను నిలవచేసే నిమిత్తం రహస్య స్థలాలు నిర్మించటం, అణుశక్తి ఉత్పత్తికి విశేష ధనాన్ని వినియోగించటం, అణు శక్త్యుత్పాదపదార్థాల ఉత్పత్తిని పెంచటం మొదలైన అంశాలను అణుశక్తి సంఘ అర్థసంబంధి నివేదిక నేడు వెల్లడించినది దానినిపట్టి అమెరికా ఇప్పటికి 490 కోట్ల డాలర్లను అణుశక్తి ఉత్పత్తికి వినియోగించినదనీ, 140 కోట్ల డాలర్ల నిధి ఇంకా వాడుకోవలసి ఉన్నదనీ, ఈ ఏడాది మరి 120 కోట్ల డాలర్లు కేటాయించవలసినదనీ తెలుస్తున్నది.

ఏకకాలంలో భార్యభర్తల విషాదమరణం

భద్రాచలం, జూలై 30: నెల్లూరు నుండి భద్రాచలం తాలూకా వెంకటరెడ్డి పేటగ్రామం వెడుతున్న వడ్డెదంపతులు కొందరు ప్రయాణీకులతో కిన్నరసాని నదిని దాటుతుండగా మరి మునిగి పోయారు

ప్రాథమిక సమస్యలపై కమ్యూనిస్టు, ప్రజాస్వామ్య దృక్పథాలు: ప్రావ్‌దా-మారిజన్ సంవాదం

లండన్, ఆగస్టు 1 ప్రధానసమస్యలమీద ప్రజాస్వామిక దృక్పథాన్ని వెల్లడిస్తూ బ్రిటిషు విదేశాంగమంత్రి మారిజన్ చేసిన ప్రకటనను, దానికి తమ సమాధానాన్నీ సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక ప్రావ్‌దా నేడు ప్రకటించింది

తన ప్రకటన పూర్తిగా ప్రకటించవలసినదని ఇటీవల మారిజన్ చేసిన సవాలుకు ఫలితంగా ప్రావ్‌దా అయిన ప్రకటనను ప్రచురిస్తూ, తన జవాబుకుకూడా బ్రిటిషు పత్రికలు అట్లాగే ప్రాధాన్యత నివ్వవలెనని కోరినది

మారిజన్ వాదం

స్వాతంత్ర్యం అంటే బ్రిటిష్ అభిప్రాయం ఏమిటో వివరిస్తూ మారిజన్ ఈ విధంగా వాదించారు

"వివిధ ప్రజలమధ్య అవగాహన ఉండాలంటే యథార్థ విషయాలను వారు తెలుసుకునియుండాలి బ్రిటన్‌లో మేము వార్తల మీదకానీ, అభిప్రాయాల మీదకానీ నిర్బంధాలు విధించము. కనుక ప్రజలు తమ ఇష్టం వచ్చిన నిర్ణయాలను చేసుకుంటారు ఏ అభిప్రాయాలను పెట్టుకోవాలో ఎవ్వరూ వారికి నిర్దేశించరు రష్యాలో అట్లాకాదు అనేక విషయాలను, వార్తలను మీకు తెలియకుండా చేసి, ఇతర ప్రజలను పరిగా అర్థం చేసుకోవటానికి వీలులేకుండా చేస్తున్నారు ఎప్పుడయితే అసలు సంగతులు తెలియవో అప్పుడే అనుమానం, భయం బయలుదేరుతవి మీరు బ్రిటిష్ ప్రజలను కలుసుకున్నా, అక్కడకు స్వేచ్ఛగా వెళ్లిచూసినా, ఈ సందేహాలు ఉండవు మిమ్మల్ని మీ ప్రభుత్వం ఎదువల్లనో స్వేచ్ఛగా ప్రయాణం చేయకుండా చేస్తున్నది

మీరు బ్రిటిషు పత్రికలనూ, బ్రిటిష్ రేడియో ప్రసారాలను గమనిస్తున్నా, బ్రిటన్‌ను గురించి ఎక్కువ తెలుసుకోగలరు. కాని మీ ప్రభుత్వం ఆ ప్రసారాలను వినటానికి వీలులేకుండా అడ్డుమోతలు చేయించి ఆటంకపరుస్తున్నది బ్రిటన్‌లో కమ్యూనిస్టు పత్రికలన్నిటినీ, ప్రావ్‌దాతో సహా బ్రిటిష్ పౌరులంతా కొనవచ్చును

వ్యక్తిగత స్వేచ్ఛ

వ్యక్తిగత స్వేచ్ఛకు బ్రిటన్ అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నది బ్రిటిష్ పౌరులను తమ ఇళ్ల నుంచి ఎవ్వరూ అవతలకు పంపివేయరు. వారి నివ్వరూ బలవంతాన మరొక ప్రాంతానికు పంపరు. వారిని కార్మిక శిబిరాలకు పంపరు. పొద్దున్నే తలుపుకొట్టి నట్లు వినిపిస్తే, పోలీసులు వచ్చారేమో నని ఎవ్వరూభయపడరు బ్రిటిష్ పౌరులకు గల స్వేచ్ఛకతి భద్రత మీకు ఉన్నట్లు మీసోవియట్ పౌరులంతా యథార్థంగా చెప్పగలరా అన్నది నా సందేహం.

బ్రిటన్‌లో సమావేశ స్వాతంత్ర్యం, ప్రభుత్వాన్ని ప్రతిఘటించే రాజకీయ స్వాతంత్ర్యమూ ఉన్నవి అక్కడ ఏ ఒక్క వర్గమూ అధికారాన్ని గుత్తకు తీసుకోనలేదు.

మేము యుద్ధోన్మాదులం కనుక ఆయుధోత్పత్తి చేస్తున్నామని మీకు చెప్పబడుతున్నది కాని అది నిజం కాదు హిట్లర్ బయలు దేరదీసిన యుద్ధఫలితాలను రష్యా ప్రజలతో పాటుగా అనుభవించిన బ్రిటిష్ ప్రజలు మరొక యుద్ధాన్ని కోరటంలేదు 1942 లో ఆంగ్లో సోవియట్ ఒప్పందం వంటి రక్షణ ఏర్పాటే అట్లాంటిక్ ఒప్పందంకూడా.

యుద్ధానంతరం సోవియట్ నాయకులు అనుసరిస్తున్న విధానాల వల్లనే మేము ఆయుధ సన్నాహాలు చేసుకుంటున్నాము కమ్యూనిస్టు, కమ్యూనిస్టేతర ప్రపంచాలు మా నాయకులు చెప్పినట్లు పక్కపక్కనే మనగలిగితే, అశాంతినీ, అంతర్జాతీయ విద్వేషాలను రగుల్కొలిపే సంస్థలను స్థాపించటం దేనికి? మేము సాయుధ బలాలను తగ్గించగా, మీ ప్రభుత్వం అట్లాగే ఉంచటం దేనికి? బ్రిటన్ యుద్ధాన్ని కోరటంలేదు, బ్రిటన్ విధానాన్ని చూసి రష్యా భయపడ వలసంలేదని నేను బ్రిటిష్ ప్రభుత్వం తరఫునమీకు ఇస్తున్నాను"

ప్రావ్‌దా జవాబు

దీనికి ప్రావ్‌దా ఈ విధంగా జవాబిచ్చింది.

"రష్యాలో వ్యక్తిగత స్వేచ్ఛ, వాక్, పత్రికా స్వాతంత్ర్యాలు లేవనుకోవటంలో మారిజన్ పొరబాటుపడ్డారు. ఈ స్వాతంత్ర్యాలు, వీటితోపాటుగా కార్మికులకు, తక్కిన వారికు, మేధావులకూ సంఘటనా స్వాతంత్ర్యమూ, రష్యాలో ఉన్నంతగా మరే దేశంలోనూ లేదని మారిజన్‌కు తెలియదు అసలు తెలుసుకోవాలని కూడా ఆయన కోరడంలేదు. పైపెచ్చు సోవియట్ ప్రజల అభిప్రాయానుసరణంగా దేశంనుంచి తరిమివేయబడ్డ రష్యన్ పెట్టుబడిదారులు, భూస్వాములు చెప్పే మాటలను మన్నించి అభిప్రాయాలను మారిజన్ మనకు చెప్పుతున్నారు. రష్యాలో ప్రజాశత్రువులకు అటువంటి స్వాతంత్ర్యాలేమీ ఉండవు

భూస్వాములు, పెట్టుబడిదారులు, దొర్జన్యవాదులు మొదలయిన తరుగు వర్గాలందరూ సోవియట్ యూనియన్‌లో మళ్లీ పెట్టుబడిదారీ విధానాన్ని ప్రతిష్ఠించి, మనిషిని మనిషి దోచుకునే అవకాశం కలిగించి దేశాన్ని కార్మిక కర్షక రక్తంతో ముంచి ఎత్తాలని ప్రయత్నిస్తున్నారు. ఇటువంటి వారికేనా తోడ్పాటులు కావాలని మారిజన్ గారు వాదిస్తున్నది.

దోపిడీనుంచి స్వాతంత్ర్యం

వాక్, పత్రికా స్వాతంత్ర్యాలకన్నా ముఖ్యమయిన మరొక స్వాతంత్ర్యాన్ని గురించి మారిజన్ గారు మాట్లాడనే లేదు ఇతరుల దోపిడి నుంచి తప్పుకునే స్వాతంత్ర్యం, ఆర్థిక సంక్షోభాల భయంలేని స్వేచ్ఛ, నిరుద్యోగ, దారిద్ర్య ప్రమాదాల నుంచి హామీ - బ్రిటిష్‌లో దేనినిగురించి కూడా ఆయన మాట్లాడలేదు ఈస్వేచ్ఛలన్నీ చాలా కాలంనుంచి సోవియట్ యూనియన్‌లో ఉన్నవని బహుశా ఆయనకు తెలిసే ఉండదు.

అసలు ఈ స్వాతంత్ర్యాలే మిగిలిన స్వాతంత్ర్యాలన్నిటికీ మూలాధారాలు బ్రిటన్‌లో అవి లేవు కనుకనే, లేబర్ పార్టీ ఆరోప

(2-వ పేజీ చూడుడు)

నేడే చూడండి!
రంజిత్ వారి
మధుబాల
మధుబాల - దేవ్ ఆనంద్ - జీవన్ నటించిరి.
పూర్ణా . విశాఖ
మెజస్టిక్ . కాకినాడ
3-8-51 నుండి
మూరతి . విజయవాడ
ప్రభాకర్ .. గుంటూరు
రఘువీర్ . అనంతపురం
తదితర కేంద్రములలో త్వరలో
పూర్ణా రిలీజ్.

MATA

గంటల పంచాంగం

ఖర సం॥ ఆషాఢ బ॥ అమావాస్య
1951 సం॥ ఆగస్టు 2 గురువారం
సం॥ అమావాస్య రా 4-7 పుష్య రా 4-10
వర్జ్యం ప 10-28 ల 12-14 వు.

శ్రావణ మాసము
సం॥ ప్రథమ ఆగస్టు 8 శుక్రవారం
సం॥ ప్రథమ 24-0 అ॥ రే 24-0 వర్జ్యం
సా 6-11 ల 7-57 వు

ఆంధ్రపత్రిక
ఒకటేయగు యీపత్రికయందు సమస్త, ఉత్రియగు శత సహస్రముల కన్న మా కొలదుల మనిచేయుటనికి వలయునను కథనమత్కథనమును కెంపు (మహాభారతము)
ఖర సం॥ ఆషాఢ బ॥ అమావాస్య
గురువారం

పర్షియా సమస్య

పర్షియాలో ఏ పరివర్తనాన్ని అయితే నివారించాలని బ్రిటన్, అమెరికా, పర్షియా ప్రభుత్వాలు గత మూడు, నాలుగు మాసాలుగా ప్రయత్నిస్తున్నవో ఆ పరివర్తన అనివార్యమైంది అబదాన్ నూనె యంత్రాగారంలో పనివూర్తిగా ఆగిపోయింది

బ్రిటన్, పర్షియాలను సమాధాన పరచడానికి అమెరికా అధ్యక్షుని ప్రతినిధి హారిమన్ కృషి ఫలించే అవకాశాలు అధికమౌతున్నవని బ్రిటన్, పర్షియన్ వర్గాలు భావిస్తున్న సమయంలో ఈ నూనె కర్మాగారాన్ని మూసివేయడం అంత శుభ సూచకంగా కన్పించడం లేదు. మొదట అనుకున్న ప్రకారం మంగళవారంనాడు అబదాన్ కర్మాగారాన్ని కట్టివేయడం జరగదనీ, మరో పదిరోజులపాటు ఈ యంత్రాలయాన్ని సాగించగలమని పర్షియా చమురు సంఘ సభ్యుడు ప్రకటించాడు అమెరికా అధ్యక్షుని ప్రతినిధి జరుపుతున్న రాయబారాలవల్ల పరిస్థితి కొంత మేరకూ పరిస్థితిని విషమించజేసే చర్యలను వేటినీ తీసుకోవనికూడా వీరు హామీ ఇచ్చారు.

కాని హారిమన్ బ్రిటిష్‌మంత్రులతో సంప్రతింపులు జరిపి టెహరాన్ తిరిగి వచ్చే సమయానికి అబదాన్ నూనె కర్మాగారంలో పని పూర్తిగా ఆగిపోవడం జరిగింది. బ్రిటిష్ విదేశాంగమంత్రి హారిమన్ నూనె పరిశ్రమను జాతీయం చేయాలనే సిద్ధాంతానికి తమకు ఎట్టి అభ్యంతరం లేదనీ, అయితే పర్షియా చమురు విషయంలో బ్రిటన్, పర్షియా ఒక ప్రత్యేక ఒడంబడిక ఉన్నదనీ కాబట్టి దీని పరిధిలో ఆ ఒడంబడికను త్రోసిరాజనడానికి వీల్లేదని ప్రకటించి ఈ సమస్యా పరిష్కారానికి కొంత మేరకు అనుకూల పరిస్థితులను కల్పించారు లండన్‌లో తాము జరిపిన సంప్రతింపులు చాలప్రయోజనకరంగా ఉన్నవని ఈచమురు సమస్య పరిష్కారం అవుతుందనే తాను నమ్ముతున్నానని హారిమన్ ప్రకటించడాన్నిబట్టి కూడా బ్రిటిష్‌వైఖరిలో అనుకూలమైన మార్పు వచ్చిందనే ఆశ కల్గింది.

అయితే తామన్నులో కన్సర్వేటివ్‌నాయకులు చేసిన ప్రసంగాలు పర్షియాతో సమాధానం కుదరడానికిగల అవకాశాలను పరిమితం చేసినవి భారత దేశంనుంచి బ్రిటన్ వైదొలగి నాల్గేళ్లయిన తరువాత కూడా, టోరీనాయకులు చర్చిల్ బ్రిటన్ భారతదేశాన్ని వదులుకోవడం వల్లనే సమీపప్రాచ్యంలో పరిస్థితులు ఇంతగా విషమించినవని విలపించడంలో ఆశ్చర్యపడవలసిందేమీ లేకపోవచ్చు. కాని భారతదేశం బ్రిటిష్ సామ్రాజ్య భాగంగా ఉంటే పర్షియా సమస్యను పరిష్కరించడానికి భారతసైన్యాన్ని ఉపయోగించ వీలయ్యేదని చర్చిల్ చేసిన ప్రకటనమాత్రం విపరీతంగా వుంది

సైనిక బలాధిక్యతతో ఇలాంటి సమస్యలను పరిష్కరింపలేమని బ్రిటిష్ కన్సర్వేటివ్‌లు ఇప్పటికీ గ్రహించలేకపోవుట చిత్రంగావుంది డచ్‌వారు మూడేళ్లు బ్రిటన్, అమెరికాల సహాయంతో ఇండోనీషియాను తమ ఆక్రమణక్రింద ఉంచుకోడానికి యుద్ధంచేశారు ఏమి ప్రయోజనం లేకపోయింది. ఇండో - చైనాలో ఫ్రెంచివారిస్థితి ఇందుకు భిన్నంగా లేదు సైనికబలంతో ఏ సమస్యనూ పరిష్కరించడం సాధ్యంగాదని ఇండోనీషియా, ఇండో - చైనా చరిత్ర ఇంతస్పష్టంగా చెప్తున్నా బ్రిటిషు ప్రభుత్వం - పర్షియా - సింధు శాఖకు యుద్ధనౌకనూ, డిస్ట్రాయర్లను పంపడం, కన్సర్వేటివ్ నాయకులు, అవసరమైతే సైన్యాన్నికూడా ప్రయోగించాలనడంబట్టి, ఈ సమస్య శాంతియుత పరిష్కారానికి విరంతే సుముఖంగా లేరేమో అనే అనుమానం కల్గుతున్నది

భారత ప్రధానమంత్రి ఇటీవల స్పష్టం చేసినట్లు పర్షియా నిర్ణయం కేవలం ఒక పరిశ్రమను జాతీపరం చేయడానికి సంబంధించింది మాత్రమే కాదు అది పర్షియా జాతీయాభిమతానికి నిదర్శనం మాత్రమే. విదేశీయుల ఆర్థిక, రాజకీయ ప్రాబల్యంనుండి పూర్తిగా విముక్తి పొందాలనే పర్షియా వాంఛిస్తున్నది. ఆస్థితిని పొందడానికి పర్షియా ఆర్థికవ్యవస్థకు మూలమైన ఈ నూనె పరిశ్రమను ముందు స్వాధీనంచేసుకోవలసివచ్చింది.

పర్షియా అధికారులుకూడా తమ చర్యలవల్ల బ్రిటిష్ పరిశ్రమలు కట్టుబడిపోయినవనే సంతృప్తితోగాక, ఈ సమస్యను రాజీమార్గాన పరిష్కరించుకోవడమే మంచిదని గ్రహించి వ్యవహరింపవలెను బ్రిటిషు ప్రభుత్వము రాజీసంప్రతింపులకు రిపర్డ్ స్టోక్స్‌ను పంపడానికి నిశ్చయించినతరువాత పర్షియన్ సింధుశాఖకు డిస్ట్రాయర్లను పంపడాన్ని విరమించుకొనవలసియుండెను ఇరుపక్షాలూ సమాధానం కుదురుతుందనే నమ్మకంతో సంప్రతింపులు జరుపుకుంటేనే ఆ సంప్రతింపులు ఫలించడానికేమైనా అవకాశం ఉంటుంది

జనరల్ ఎన్నికలు

జనవరిలో జరుగునని ప్రధాన ఎన్నికల కమిషనరు ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 1: హిమాచల ప్రదేశ్‌లోనూ, పంజాబు ఉత్తర ప్రదేశ్‌ల పర్వతప్రాంతాల్లోనూ ఎన్నికలు అక్టోబరులోనే జరుగుతాయనీ, మిగతా యాభత్తు దేశాల ఎన్నికలు జనవరి తొలివారంలో ఆరంభమై మూడేమూడు వారాల్లో ముగిసిపోగలవనీ ప్రధాన ఎన్నికల కమిషనరు సుకుమార్‌సేన్‌గారు ఇవాళ చెప్పారు

తమకూ, ప్రభుత్వానికీ జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాల పర్యవసానంగా ఈ అంశపు నిర్ణయం తేలిందనీ, నికరమైన తేదీలను ఇప్పటికే తేదీలు మాత్రం మరికొద్ది వారాల్లో ప్రకటింపబడునవనీ ఆయన విజ్ఞప్తిచేశారు

ఏయే తేదీలు తమకు అనుకూలంగా వుంటాయో, తమతమ పోలింగు కార్యక్రమాలేమిటో కచ్చితంగా తెలుపవలసిందని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశం పల్లింది వారినుంచి జవాబులు వచ్చిన తర్వాతగాని నికరమైనఎన్నికల తేదీలు నిర్ణయించ వీల్లేదు.

కాలక్షేపం

బౌద్ధమహాయబ్రహ్మ దుగ్గిరాల బలరామకృష్ణయ్యగారు పునః కాంగ్రెసులో చేరదలచుకొన్నారు తమకు లోగడ గల సభ్యత్వాలకు ఇచ్చిన రాజీనామాలను అన్నింటినీ ఉపసంహరించుకున్నారు

సంహారం సాధ్యం గానప్పుడు ఉపసంహారమే శరణ్యం!

కాంగ్రెసును సంహరించాలని కొందరు మాజీ కాంగ్రెసు వాదులు ప్రజాపార్టీని స్థాపించారు. రంగాగారి మైత్రిని ఆపేక్షించి బలరామకృష్ణయ్యగారు కాంగ్రెసుకు మకదిలి ప్రజా పార్టీలో చేరారు ప్రజాపార్టీవిరిసినదిలి వెళ్లిపోయింది! 'హలం' అని పట్టుకుంటే అదిపోలా హలం అయింది!

మింగితే మొదటికే మోసం వస్తుంది క్రక్కితే ఏమౌతుందో తెలియదు తెలిసి అవ్యక్తానుబంధం కంటే, తెలియకుండా వ్యక్తానుబంధం మంచిదని బౌద్ధావాజ్ఞయ బ్రహ్మ అనుభవం మీద తెలుసుకున్నారు!

రంగాగారి మైత్రిని ఆపేక్షించి ప్రజాపార్టీలో చేరడం కంటే, రంగాగారి మైత్రిని విచారించి తిరిగి కాంగ్రెసులో చేరడం మంచిదనుకున్నారు రంగాగార్ని కూడా కాంగ్రెసులోకి తీసుకురావాలని విశ్వప్రయత్నంచేసి విఫలులైనారు

ఎవరికర్మ వారిది అని గ్రహించారు విధి బలీయమైనదనుటంవల్ల పునః కాంగ్రెసులో చేరుతున్నారు దుగ్గిరాల బలరామకృష్ణయ్యగారు

పద్మశ్రీ దుగ్గిరాల రాఘవేంద్రయ్య వారిగారు, రంగాగారి మైత్రిని ఇప్పుడు విరాళేవలేయంగా ఆపేక్షించవచ్చు.

దుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారి సాంస్కృతిక వారసుడు బ్రహ్మశ్రీ సుమ్మిడిదల సుబ్బారావుగారు గోష్ఠిజరిపి గోపాలకృష్ణయ్యగారి దుగ్గిరాలా, బలరామకృష్ణయ్యగారి దుగ్గిరాలా ఒకటి కాదని వివరించడం త్వరలోనే జరగవచ్చు ఒకటి ఏతిబతిలది, రెండోది ఏటబతలది, 'అయితే మూడో దుగ్గిరాల ఏట్లో' అని పద్మశ్రీ వారు ఆగ్రహించి అప్పాదళమ్ము పాపాపినిసంక్కరించి, విస్తృతంచేసి స్వరాజ్య ప్రెస్‌లో పునర్ముద్రింప వచ్చు!

స్వరాజ్య ప్రెస్‌కూ, స్వరాజ్య పార్టీకీ ఏమీ సంబంధం లేదనీ, స్వరాజ్య పత్రికకు ఇప్పుడు లేదు కాబట్టి ఆసంబంధం సంగతిఇప్పుడు అవసరంలేదనీ, అసలు ఈ జాతీయ చిక్కులు, అప్పాదళమూ పాపాలు ఆంధ్రరాష్ట్రం అవతరిస్తే గాని అంతరించవని సుమ్మిడిదల వారు మరో గోష్ఠి జరిపి ఉద్ఘాటించవచ్చు.

పిరంపరి సంగతి పిమిటిగాని, బౌద్ధావాజ్ఞయ బ్రహ్మ కాంగ్రెస్ ప్రవేశంపట్ల గొట్టిపాటి బ్రహ్మయ్యగారి శాంతిమంత్రం తెల్పుకోవాలి, వల్లభనేని రామబ్రహ్మంగారు ఈ పరిణతర్తనానికి సమర్థిస్తారా?

ఎవరేమనుకున్నా కృష్ణాజిల్లా రాజకీయాలు మళ్లా 'బ్రహ్మ' భేదంతో ఆయ్యే ప్రమాదం అవన్నమైనట్లు గోచరిస్తున్నది. ఆ ప్రమాదం సంధి విస్తే రాష్ట్రం రాజకీయాలే ఆగోచరమవుతవి!

బలరామ కృష్ణయ్యగారి (రాజీనామా) ఉపసంహారం రాష్ట్రం, జాతి రంగంలో కాకపోయినా, రాజకీయ రంగంలో ఒక ప్రధాన సంఘటన అని చెప్పాలి. ఈ సంఘటన ఫలితాలు ఎలా ఉంటయ్యో శ్రద్ధగా చూడాలి వారు వాబ్బయ బ్రహ్మ కనుక ఒకరికి కుడిభుజంగా ఉండి వ్యవహారం నడపడం అసంభవం కాబట్టే రంగాగారితో బయటికిపోయి సంగతి తెల్పుకొని, వార్ని వదిలిపెట్టి తిరిగి కాంగ్రెస్‌లో ప్రవేశించారు. వారికి ఎవరు కుడిభుజంగా ఉంటారో తేలితేగాని కృష్ణాజిల్లా రాజకీయాలు అవగాహనకావు

ఉపసంహారంలోనే సంహారం ఉంది కాబట్టి వీరి ఉపసంహారంలో ఎవరి సంహారం ఉందోకూడా వ్యక్తం కావాలి అప్పుడే మన రాజకీయాల సమగ్రస్వరూపం ప్రత్యక్షం అవుతుంది.

నేటి విశేషాలు:

ఆగస్టు 15 లోగా ఆంధ్రరాష్ట్రం రాకపోతే ఆమరణ ప్రాయోపవేశం ఆరంభిస్తానని స్వామి సీతారాం శపథంచేశారు.

రంగాగారి నాయకత్వాన త్వరలోనే ఒక కొత్తపార్టీ ఏర్పడుతుందని గొతు లచ్చన్నగారు ప్రకటిస్తున్నారు

పచ్చేప్రజాపార్టీ కేంద్రసంఘ సమావేశానికి స్వతంత్రవ్యక్తిగా హాజరవుతానని చేసిన ప్రకటనను విశదీకరించమని విలేఖరులు కోరితే చిరునవ్వులో కిష్కింధాయ్‌గారు "నేనిప్పుడు స్వతంత్రవ్యక్తినే. అయితే నేను ఎప్పుడూ స్వతంత్రంగానే ఉన్నాను" అని సమాధానం చెప్పారు.



శంకర్స్‌వీక్లీ సౌజన్యంతో.

ప్రధానికి తిరిగి కిష్కింధాయ్ రాజీనామా సమర్పణ

న్యూఢిల్లీ, జూలై 31: కేంద్ర రహదారి పోకర్యాల శాఖామంత్రి రఫీ అహ్మద్ కిష్కింధాయ్ ఈ రోజున తన రాజీనామా లేఖను ప్రధాని పండిత నెహ్రూకు అందచేసినట్లు యు పి ఐ విలేఖరి వ్రాస్తున్నాడు

ఉత్తరప్రదేశ్ పీపుల్స్ కాంగ్రెసు సభ్యులు 29 న రేపిన లక్నోలో సమావేశమై కిష్కింధాయ్ కేంద్రమంత్రి వర్గం నుండి వైదొలగాలని కోరారు వారి అభ్యర్థనకు అనుగుణంగా కిష్కింధాయ్ తన పదవికి రాజీనామా సమర్పించినట్లు తెలుస్తున్నది.

ఈ విషయమై ప్రధాన మంత్రి పండిత నెహ్రూ అభిప్రాయం ఏవిధంగా ఉన్నది తెలియదు ఏ సందర్భంలోనైనా పండిత నెహ్రూ మరి 24 గంటలలో ఒక నిర్ణయానికి రాగలరని ఇక్కడి రాజకీయ వర్గాలవారు చెబుతున్నారు.

కిష్కింధాయ్ ఈ రోజున సెక్రటేరియట్‌లో తిమగదిలో పత్రికా విలేఖరులతో గోష్ఠి జరిపారు. ప్రజాపార్టీ కేంద్ర కార్యనిర్వాహకవర్గం మరుసటి సమావేశంలో "స్వతంత్ర వ్యక్తి"గా పాల్గొనవచ్చునన్నట్లు వచ్చిన వార్తలపై విలేఖరులు ఆయనను ప్రశ్నించారా? వారి ప్రశ్నలకు కిష్కింధాయ్ చిరునవ్వుతో ఇలా సమాధానం చెప్పారు:

"నేనెప్పుడు స్వతంత్ర వ్యక్తినే అయితే నేనెప్పుడూ స్వతంత్రంగానే ఉన్నాను"

కేంద్ర విద్యాశాఖమంత్రి మౌలానా అజాద్ ఈ రోజున పత్రికా విలేఖరులతో జరిపిన గోష్ఠిలో, కిష్కింధాయ్ రాజీనామా వ్యవహారంపై వ్యాఖ్యానించమని విలేఖరులు ఆయనను చాల పర్యాయాలు కోరారు.

ఈ విషయంపై వ్యాఖ్యానించడానికి ఇది తగిన సమయంకాదనీ, దీనిపై రేపటిలోగా ఒకనిర్ణయం తీసుకోవడం జరుగుతుందనీ మౌలానా అజాద్ చెప్పారు

కిష్కింధాయ్ స్థానానికి ప్రస్తుతంఒరిస్సా గవర్నరుగా వున్న ఆసఫ్ అలీ కేంద్ర రవాణా పోకర్యాల శాఖామంత్రిగా నియమింప బడవచ్చునని, వి పి మీనన్‌గారు తిరిగి ఒరిస్సా గవర్నర్ అవుతారనీ తెలుస్తున్నది కెయిన్‌గారు వెంటనే మంత్రి వర్గం నుండి వైదొలక్క పోవచ్చునని కూడా తెలుస్తున్నది

ఆగస్టు 15 న జీతంతో సెలవివ్వాలి

భారత ప్రభుత్వంవారి తాఖీదు

న్యూఢిల్లీ, జూలై 31 ఆగస్టు 15 తేదీని సెలవుదినంగా ప్రకటించి ఆ నాటి జీతమివ్వాల్సిందని పారిశ్రామిక సంస్థల అధిపతులకూనున్న తమ ఆధీనంలోని సేటి కార్మికశాఖ ప్రకటన తెలియజేస్తున్నది ఇతర సంస్థల యజమానులు గూడ ఆనాడు జీతంతో సెలవిచ్చి ప్రభుత్వంతో సహకరిస్తారని ప్రకటన ఆశిస్తున్నది. ఈ జాతీయ దినమునొక్క ప్రాముఖ్యమును గురించి పారిశ్రామిక సంస్థల యజమానులనేకులు తానిని సెలవు దినాలలో ఒకటిగా పరిగణించారు ఇలా చేయని యజమానులు ఆ దినమును సెలవురోజుగా పరిగణించాలి. ఆరోజు బదులు మరొక రోజున పని చేయించరాదు,' అని ప్రకటన కోరుతున్నది.

రంగాగారి నాయకత్వాన సరికొత్త పార్టీ

ఆశయాలనుగూర్చి గొతు లచ్చన్నగారి ప్రకటన

నిడుబ్రోలు, జూలై 30 రాజ్యాంగ సంఘ సభ్యులు యీ 22 న జయపూర్‌లో సమావేశమై ఆగస్టు 25 న ఢిల్లీలో ఎన్. జి రంగాగారి అధ్యక్షతన జరుగబోయే అఖిల భారత కిసాన్ మజ్దూర్ పక్షమేళకానికి ప్రతినిధులుగా తమ కార్యవర్గాన్ని పంపదలచుకొన్నామని గొతు లచ్చన్నగారికి తెలియజేస్తిమి. రేపు ఢిల్లీలో జరుగబోయే సమావేశ ఫలితంగా, కార్మిక, కర్షక వర్గాలను కంట్రోళ్లు, పోలీసు దౌష్ట్యాలనుండి పరిరక్షించగల అఖిల భారత కిసాన్ మజ్దూర్ పార్టీఅవతరించగలదనిలచ్చన్నగారు విశ్వసిస్తున్నారు. వెలియబోయే ఈ పార్టీ భూసంబంధ కౌలుదారుల పోషణకు కృషిచేస్తుందనీ, యిందులో వుండే రాష్ట్ర సంఘాలకు స్వతంత్ర ప్రతిపత్తి యీయటం జరుగుతుందనీ కేంద్ర పార్టీకి ఒక్క యూనియన్ పార్లమెంటుకు సంబంధించిన విషయాలలో మాత్రమే ఆజ్ఞలిచ్చే అధికారం వుండగలదనీ అన్నగారు ప్రకటిస్తున్నారు.

వ్యవసాయ వృద్ధికి దశవర్ష ప్రణాళిక

కోయంబుత్తూరు, జూలై 31 వ్యవసాయ పరిశోధకమండలియును, వ్యవసాయ విస్తరణమండలియును కేడుదయము కోయంబుత్తూరులోసమావేశమై దేశములోని వ్యవసాయాభివృద్ధికొరకును పశుసంపదాభివృద్ధికొరకు 10 సంవత్సరాల ప్రణాళిక జాకటి ఏర్పరించి ఆమోదించెను నిన్న ఇండియా ప్రభుత్వ ఆహారశాఖ మంత్రి శ్రీ యం. మున్షీగారు తమ ఉపన్యాసములో సూచించిన పద్ధతి ప్రకారముగా యీ ప్రణాళిక తయారుచేయబడినది. పంచవర్ష ప్రణాళికలకు ఇదిఅనుబంధంగా ఉండవలెనని నిర్ణయించ బడింది. 10 సంవత్సరాలలో జిల్లా మొత్తంమీద రోడ్లు ఎక్కడాలు పూడుబడింపకు కావాలి బంజరు భూములను 82 లక్షల యకరాల మేరకు పూడులో తీసికొని వచ్చుటకు కేంద్ర ట్రాక్టరు పంపు ఏర్పాటు చేయబడును. కూరగాయలు పప్పుధాన్యాలు పైరులు వృద్ధి చేయుట చెరువులు పూడుచేయుట యీ పథకంలో కలవు. కర్షకులకు మెరుగైన తయారు చేయబడును విద్యార్థులు, కాపరిపశ్యులు, ఉద్యోగులు యిట్టివారు గ్రామాలకు పల్లె గ్రామాలను వృద్ధిలోకి తెచ్చుటకు కృషిచేయాలి రవేల గ్రామాలలో మొదటి సంవత్సరము యీ పని ప్రారంభించి రెండేళ్లకు 10 వేల గ్రామాలలోను 10 ఏండ్లలో ఒక లక్ష గ్రామాలలోను యీ వ్యవసాయాభివృద్ధి పథకం అమలు పరచబడును ఈ కర్షకోద్ధరణ దళంలోని విద్యావంతులు గ్రామాలకు పల్లె వ్యవసాయదార్లతో కలిసి మెలిసి పని చేసి వారిని ప్రోత్సహించగలరు, ఆలోచనలను వృద్ధిచేయుటకు దేశంలో 600 కేంద్రాలు ఏర్పాటుచేయాలి. 10 ఏండ్లలో 8 లక్షల ఆబోతులు తయారవుతాయి. దేశంలో చాలా భూమి గయాళుగా వుంటున్నది అందులో 10 ఏండ్లలో 80 కోట్ల కెట్లు కాటాలి

శ్రావణపౌర్ణమి సెలవు

శ్రావణపౌర్ణమికి ఆగస్టు 16 న మద్రాసు ప్రభుత్వంవారు సెలవుదినంగా ప్రకటించారు.

పశ్చిమకృష్ణా కాంగ్రెస్ పంచాయితీ ఎన్నికలు

విజయవాడ, జూలై 31 పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెసు పంచాయితీ ఎన్నికలలో యీ దిగువవారు ఎన్నిక అయినట్లు జిల్లా ఎన్నికోద్యోగి ఆలపాటి వెంకట్రామయ్యగారు ప్రకటించారు

విజయవాడ తాలూకా గొల్లపూడి పంచాయితీ (పోటీమీద) 1) వట్టమూడి భీమయ్య, 2 దేవినేని కోటేశ్వర రావుగారలు,

నందిగామ తాలూకా: (పోటీ లేకుండా) గౌరవరం పంచాయితీ గద్దె వెంకట్రామయ్య, తుర్లపాడు పంచాయితీ చిరుమామిళ్ళ చినవరపన్న, ఆకుపాముల పంచాయితీ వల్లపు రెడ్డి హనుమారెడ్డి వేలాదిగొత్తపాలెం పంచాయితీ బిక్కి కోటయ్యగారలు

విజయవాడ తాలూకా (పోటీలేకుండా) తూడుపుగల్లు పంచాయితీ పర్వతనేని దశరథరామయ్య, సూర్యదేవర శేషగిరిరావు వీరమాచనేని చినపిలయ్య, పర్వతనేని వెంకటరత్నం, మహమ్మద్ ఖాసిం, అబ్దుల్ హాన్, మహమ్మద్ జాఫర్, ముక్కామల వెంటనర్సయ్యగారలు కోలవెన్ను పంచాయితీ (పోటీలేకుండ) తుమ్మల పుల్లయ్యగారు,

విజయవాడపట్టణం 1 పంచాయితీ జాగోతి జాగ వరసింహారావు, పోరుకాలా కృష్ణమూర్తి కాటిపాముల సూర్యనారాయణ, పిల్ల గురవయ్య, కొట్టేటి వెంకటరత్నం పర్రిరాములు, పోతిన ఆదయ్య, పంద్రాసి అప్పలస్వామి, మద్దుపిళ్ళ శ్రీరాములు, రాంపిళ్ళ అప్పలస్వామి గారలు

2 వ పంచాయితీ గుండపూడి కామేశ్వర సంపరాకా తిబ్బాయి, దంగేటి నారాయణస్వామి, మద్దుపిళ్ళ అప్పలస్వామి, రెడ్డిపల్లి సూర్యనారాయణ, మానుకొండ వెంకటేశ్వర్లు, అడపా రామలింగారలు

3 వ పంచాయితీ: పిడిపిన మురిదయ్య, బుడ్డా రామనాయుడు, పర్రి కొండలరావు, అద్దూరి లక్ష్మణరావు, సుజ్జవారి రాములు, తమ్మినరాములు, పారిపోతిన వెంకన్న సన్నాకృష్ణ, చీపిల్లి సింహాచలంగారలు

4 వ పంచాయితీ: స్వయ్యడ్ హుస్సేన్‌మీద్, శనగపల్లి అప్పారావుగుప్త, వేమల ధర్మారావు, కంబల సత్యేశ్వరరావు పైడిపాటి అప్పలస్వామి, కలపటపు వెంకటసుబ్రమణ్య శర్మగారలు

7 వ పంచాయితీ. తిమ్మనరాములుగారు

9 వ పంచాయితీ: పసుగుల దుర్గయ్య, చింతపల్లి కృష్ణమూర్తి, సుంకర వంకరరావు, గద్దె పాపయ్య, గరికపూడి సుందరపం, పంబూరి పద్మనాభరావు, సుంకర సన్యాసి, జక్కుల వరసింహారావు, షేక్ మీరాసాహెబ్ గారలు

10 వ పంచాయితీ (పోటీమీద) తుమ్మనేని వెంకటరామయ్య, కంచెర్ల వెంకటేశ్వరరావు, ఆకేరి సూర్యనారాయణ సిద్ధం కృష్ణారెడ్డి గొంతేనేని నారాయణరావు, తోట్టెం పూడి సుబ్బారావు, పుప్పాల బెంజిమన్, అక్కింశెట్ల రామారావు, సుదుసూరి కృష్ణమూర్తి లెపుప్ప అల్లగిగారలు

మదరాసు ఆంధ్ర కాంగ్రెసు ఎన్నికలు

మదరాసు, ఆగస్టు 1 మదరాసు జిల్లాలోని కాంగ్రెసు పంచాయితీ దార్లు నిన్న మధ్యాహ్నం ఆంధ్ర వాణిజ్యమండలి కార్యాలయంలో సమావేశమై ఈ క్రింది 42 ని ఏకగ్రీవముగా జిల్లా కాంగ్రెసు సభ్యులుగ ఎన్నుకొనుటకునిశ్చయించుకున్నారు

మొన్న పంచాయితీదార్లు సమావేశమైనప్పుడు రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షు కార్యదర్శులు పంచాయితీ దార్లను కలుసుకొని పోటీలేకుండా ఎన్నికలజరుపుకోమనిసలహాఇచ్చారు. ఆ సలహా ననుసరించి ఒక ఏకగ్రీవ జాబితాను తయారుచేయుటకు శ్రీసుంటూరు నరసింహారావు, యల్ యల్ పటేలు, కె. బెంజిమన్, ఆర్. సూర్యనారాయణ, డా॥ కె. వి. స్వామిగార్లతో ఒక ఉపసంఘాన్ని నేకారు ఈ ఉపసంఘంవారు పంచాయితీదార్లు కలిసి ఈ జాబితాను ఆమోదించారు

శ్రీ స్వర్ణ యల్లయ్య, కడింపాటి వెంకటరావు, వి సి రెడ్డియు, కె బెంజిమన్, యం ధనపాల్, వి సి. జాగయ్య, యం సీతారామాచారియుడు ఇస్సా వెంకట్రామయ్య చెట్టి, పాన్నేరి జయరాం, సుందు పెంచల రెడ్డి, మువ్వా రమణయ్య, వి సుబ్బయ్య చౌదరి, బోడిపూడి సరళయ్య, పట్టిపుంట రామచంద్రయ్య, కొమ్ముజీవరత్నం, ఆర్ సూర్యనారాయణ, పంగులూరి వెంకటసుబ్బారాయుడు, పి వి రామారావు గుప్త, కొమ్మపాల్, గెడ్డం కొండయ్య, వి. శ్రీరాములు, సరసింహులు జ. కోటిరత్నం, యన్. సత్యనారాయణ, యం సత్యం, పి వి సుబ్బారావు, ఆర్ యస్. కన్నయ్య, కె పట్టాభిరామయ్య, వి. లక్ష్మీనారాయణ, పి ఆదినారాయణ, పత్రికాల వెంకటరాం కె వి కృష్ణమూర్తి, యల్. యల్. పటేలు, యన్ వి రంగాచారి, కె మంగాచారి, యస్ సుబ్బయ్యచౌదరి, పి సీతారామాచారి వి. యస్. కర్మ, కొమ్ము రాఘవయ్య, తట్టా శాఖుశాచారి పి. మల్లికార్జునరావు, వి వెంకటసుబ్బానాయుడు

జిల్లా కాంగ్రెసు సభ్యత్వమునకు 2వ తేదీన జామినేమలు తీసుకొనవలదు.

ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుని సూచనను అనుసరించి అధ్యక్షుకార్యనిర్వాహకులు ప్రతిపక్షకూడా ఏకగ్రీవంగా నిర్ణయించుటకు యత్నములు జరుగుతున్నాయి శ్రీ సంజీవ రెడ్డిగారు పంచాయితీదార్ల సభలో ఒక హరిజనుడు అధ్యక్షుడుగా నిర్ణయించుకున్నా బాగుంటుందని సూచించినట్లు తెలుస్తోంది హరిజనుల్లో కాంగ్రెసులో చాలాకాలంగా వుంటూ జైలుకు వెళ్లిన వారు శ్రీ కొమ్ము రాఘవయ్యగారొకరు. వీరు కొంత కాలం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడుగ వున్నారు లోగడ ఒకసారి శ్రీ పొంబుమార్తిగారితో పోటీచేసి ఓడిపోయారు. పంజేవ రెడ్డిగారి సలహా ప్రకారం జరిగితే శ్రీ కొమ్ము రాఘవయ్యగారు అధ్యక్షుడు అయ్యే అవకాశం కనిపిస్తోంది. వీరికి నగరంలోని ప్రముఖ కాంగ్రెసువాదుల బలంకూడా వుంటుందని అనుకుంటున్నారు. శ్రీ కె వి స్వామిగారు కూడా అధ్యక్షుతకు ఒక అభ్యర్థి వీరు జిల్లా కాంగ్రెసు కార్యదర్శిగావుంటున్నారు అధ్యక్షుతకు మరొక జైలుకు వెళ్లిన కాంగ్రెసు వాది శ్రీ పి వి రామారావు గుప్తగారి పేరుకూడా వినిపిస్తోంది.

గోధుమ వాడకం

ముఖ్యమంత్రి అభిప్రాయం

మద్రాసు, ఆగస్టు 1 "గోధుమను ప్రజలు దుర్వినియోగపరచటంలేదు వాడనిదాన్ని 16 ఔన్సులుఇచ్చినా ప్రయోజనం లేదు. మిగిలిపోయిన దాన్ని భారతప్రభుత్వానికి ఇవ్వవలసిందే" అని మదరాసు ప్రభుత్వ ముఖ్యమంత్రి పూసపాటి కుమారస్వామి రాజాగారు నేడు పత్రికాప్రతినిధుల సమావేశంలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు

ధూమిలేనివారు బియ్యం తెప్పించుకొనే విషయాన్ని గూర్చిఅడిగగా ఉత్తర్వు జారీఅయిందీ లేదిదీకాదు చెప్పలేమని ముఖ్యమంత్రి అన్నారు. రాయవెల్లూరులో సయాంబియ్యం పడి 1-5-4 చొ. న, ఆర్కోణంలో 1-7-4 చొ. న అమ్ముతున్నారనీ, ఈ వ్యత్యాసానికి కారణమేమని అడిగగా, ప్రభుత్వం అమ్మవలసిన వెల నిర్ణయింప బడినదనీ, ఆ వ్యత్యాసాన్ని గూర్చి గుమాస్తాలను అడిగవలెగాని తిమను గాదన్నారు

ఎన్నికలు ఎప్పుడు జరుగునని అడిగగా వెనక డిసంబరు 15 నుంచి కార్యక్రమం ఏర్పరిచి ఉంటిమనీ, ఇంకా ఢిల్లీనుంచి ఏమీ రాలేదని సమాధానమిచ్చారు

గోర్వాలా నివేదికగూర్చి అడిగగా ముఖ్యమంత్రి ఇలా చెప్పారు గోర్వాలాని వేదికగూర్చి ప్రత్యేకం అభిప్రాయాలు చెప్పవలసిన పనిలేదు ఆయన వచ్చి, మమ్మల్ని మాసీ చర్చించి, మేము చెప్పింది వ్రాసుకొని వెళ్లాడు వాటినే నివేదికలో ఉదహరించారు వారు సూచించిన పరిష్కారాలు పనిచేయగలవా అంటే ఏమి చెప్పగలం? మనకు తలకాయ నెప్పివస్తే వైద్యుణ్ణి అడిగి మందు తెచ్చుకుంటాము తినకుండా పోతుందా అంటే తిను తెలుస్తుంది అంటాడు అట్లా గోర్వాలాగారి సూచనలూను

మారిసన్ - ప్రావా వివాదం

(1-వ పేజీ తరువాయి)

నుంచీ అధికారంలో ఉన్నప్పటికీ ఇంకా బ్రిటిష్ కార్మికులు పెట్టుబడిదార్ల దోపిడికి గురి అవుతున్నారనుకనుకనే ఆయన ఆ అంశాలను ఎత్తి ఉండడు.

బ్రిటన్‌లో పెట్టుబడిదార్ల లాభాలు నానాటికీ పెరిగిపోతుండగా, కార్మికుల జీతాలు స్తంభించ బడినవి పెట్టుబడిదార్ల దోపిడిని రక్షించేప్రభుత్వము పోలీసిస్టు ప్రభుత్వ మనిపించుకోదు

బ్రిటిషు రేడియో ప్రచారాలుపెట్టుబడిదారీ విధానాన్ని ప్రశంసిస్తే దలచిన సోవియట్ ప్రజా శత్రువులను ప్రోత్సహించటానికేఉద్దేశించబడినవి ఆటబంటి ప్రజావిరుద్ధ ప్రచారాన్ని సోవియట్ ప్రజలు సమర్థించరు అదిరష్యా అంతరంగిక వ్యవహారాల్లో జోక్యం కలిగించుకోవటమే

సోవియట్ కమ్యూనిస్టు పార్టీ అధికారంలోకి వచ్చినది మిగిలిన పార్టీలన్నిటినీ నిషేధ

రేడియో

ఆగస్టు 3 శుక్రవారం

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 మద్రాసు (బి) వరకు 7-30 మద్రాసు వరకు 8 ఆంగ్లమున వా॥

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలల విద్యార్థులకు పిక్నిక్ పైనవరకు వర్తంగము బుక్ బైండింగ్ ప్రసంగం వంగీతపాఠము 1 మద్రాసు (బి) వరకు 1-30 ఆంగ్లమున వా॥ 1 40 హిందీలో వా॥ 1-50 తెలుగున వా॥ 2 మద్రాసు (బి) వరకు 2-15 ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ప్రథమ శిక్ష అగ్ని ప్రమాదము వైద్యుని ప్రసంగం హిందీపాఠము 4 ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు కుటీర పరిశ్రమల మేతోళ్లు బనిష్టు తయారీ ప్రసంగం పాటకర గేదెకోళి కడలి సంపద కంఠములు వగరములు మొదలైనవి

సా॥ 5-30 షేక్ కాసిం పాషా నాదస్వరం 6 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణము 6-20 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా 6-30 గ్రామస్థుల కార్యక్రమం శ్రమదాన సమయ భావకన్యాసికి పూనాడ ప్రసంగం ఇక్ష్వాకుల తంతా పాట విశేషాలు ప్రకటనలు దరలు వాతావరణము 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం ఏనుమాక నాటక రచన కవి కొండల వెంకటరావు 7-30 సంగీత కచేరి 7-45 కాలక్రమం ప్రసంగ వార్తా సమీక్ష ఎస్ వి రావుగ అయ్యంగార్ 8 ద్రౌపదీ మాన పరిరక్షణ హరికథా కాలక్షేపం మూసునూరి వెంకట సూర్యనారాయణ భాగవతార్ 9 ఆంగ్లమున వా॥ 9 15 చిత్రపాటి (బి) పల్నాటి యుద్ధం బాలరాజు స్పార్కిలేట్ వరకంగ 9-30 ముగింపు

మద్రాసు (ఎ)

ఉ॥ 7 స్వాగతము 7-30 పి కె రాజలక్ష్మి 8 ఆంగ్లమున వా॥

మ॥ 12 30 మాధ్యమిక పాఠశాలల విద్యార్థులకు తమిళములో 1 మహాభారతంలో తమిళమున 1-30 ఆంగ్లమున వా॥ 1-40 హిందీలో వా॥ 1-50 సిలిం సంగీతం (బి) 2-10 (బి) వరకు 2-15 ఉన్నత పాఠశాలల విద్యార్థులకు తమిళమున 4 ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు తమిళమున 4-30 పాశ్చాత్య సంగీతం (బి)

సా॥ 5-30 పి సుందరరాంబాయి-6 ఆంగ్లమున వా॥ స్థానిక ప్రకటనలు వాతావరణము 6-20 పి సోమసుందరం 7 లక్ష్మీకంఠర్ 7 30 పాఠశాలైనది (బి) 7-45 జంత్ర సమ్మేళనము 8 కల్లిడైకుర్చిది ఎస్ లక్ష్మి 8-30 రంగనాయకి రాజసోపాలన్ వీణ 9 ఆంగ్లమున వా॥ 9-15 ఆంగ్లమున ప్రసంగం 9 30 (బి) వరకు 10-30 ముగింపు.

మద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 ఉదయగానము (బి) మదురమణిఅయ్యర్ విత్తూర్ సుబ్రహ్మణ్య పిళ్లై 7-30 (ఎ) వరకు

12 కార్మికుల కార్యక్రమం 12-30 మాధ్యమిక పాఠశాలల విద్యార్థులకు పిక్నిక్ పైనవరకు వర్తంగము బుక్ బైండింగ్ ప్రసంగం వంగీత పాఠము 1 గీతమాలిక (బి) 1-30 (ఎ) వరకు 1 40 వీణం వంగీతం (బి) మరైక్కాయర్ కంజీరా 1 50 తెలుగున వా॥ 2 వయోలిన్ లియ విద్యార్థులకు 2 15 ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ప్రదమపిక్నిక్ అగ్ని ప్రమాదము వైద్యుని ప్రసంగం హిందీపాఠము 4 ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు కుటీర పరిశ్రమ మేతోళ్లు బనిష్టు తయారీ ప్రసంగం పాట కర గేదెకోళి కడలి సంపద కంఠములు వగరములు మొదలైనవి.

సా॥ 5-30 (ఎ) వరకు 6-20 సాయంగీతం (బి) 6-30 గ్రామస్థుల కార్యక్రమం శ్రమదాన సమయ భావకన్యాసికి పూనాడ ప్రసంగం ఇక్ష్వాకుల తింకా పాట విశేషాలు ప్రకటనలు దరలు వాతావరణము 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమము ఏనుమాక నాటక రచన కవి కొండల వెంకటరావు 7-30 కన్నడమున ప్రసంగం 7-45 (ఎ) వరకు 8 తమిళమున సంగీత రూపకము 9 (ఎ) వరకు 9-30 శ్రోతల కోరిన పాటలు (బి) 10 అన్నమయ్య కృతులు 10-30 ముగింపు

హైదరాబాద్

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 హిందీలో నేటి కార్యక్రమ సమీక్ష 7 20 పిఠాపురాస్థుడు 7 50 తుమ్రి లక్ష్మీబాయి 8 ఆంగ్లమున వా॥ 8-15 గాత్ర సంగీతం (ప్రేమపైకి 8-30 అజామ్‌బాయ్ కొంతూర్.

మ॥ 12-30 ఎర్మ్ వస్మ్మే (బి) 1 వయోలిన్ పేలువు (బి) 1-10 గానమర (బి) 1-30 ఆంగ్లమున వా॥ 1-40 తారావళి (బి) 1-50 తెలుగున వా॥

సా॥ 5-30 మహారాష్ట్రమున కార్యక్రమం 6 ఆంగ్లమున వా॥ 6-10 సాంకేతిక ప్రకటనలు 6-20 శాస్త్రీయసంగీతం 6-45 గ్రామసీమ రెండు గీతాలు (బి) విశేషాలు మార్కెట్ దరలు వాతావరణము 7 తెలుగున వా॥ 7-15 గ్రామసీమ శ్రీం కార్యక్రమం వీర లొల్లిలి బుర్రకథ కథ నిక 8-15 ప్రసంగ రాజకీయాలు సమీక్ష 8 30 భయార్ భజన అజామ్‌బాయ్ కొంతూర్ 9 ఆంగ్లమున వా॥ 9-15 హిందీలో వా॥ 9-30 పులోమ నాటక రచన రావూరి సత్యనారాయణ 10 వీణానాద మ॥ 10-15 ముగింపు

మదరాసు ధరలు

మదరాసు ఆగస్టు 1.

బంగారు పెండి నేటి మధ్యాహ్నం 1 గంటకు వరకును 1-8 ఎడ్వర్డుబొమ్మ పేల్పులాట్సుతోనవారు 78-2 0 పెట్టాబంగారు తులం 114 12 0 మూడ బంగారు 112 4 0 పీనపెండి తులం 100 8 (కెడి) 191 8 0 పెండి తులం 1-8 1-15 0

వేరుశెనగ (531 పా 1-8 ప్రత్యుత్పాదిగిడంగుల పెషీన్ పేల్పులాట్సుతో వారు)

చిత్తూరు -	రు 190 0 0
కదిరి	రు 195 0 0
వేరుశెనగనూనె ఎక్సుపెల్లర్ బిలో 3%	
బామినల్ (500 పా)	రు 390-0-0
పెంకాయ నూనె (37½ పౌనుల గల డబ్బా) ఒకటి-	
క్విలాన్ (ఎమ్ ఎస్ బ్రాండ్)	రు 40 0 9

అముదం

500 పౌనుల గల బారువ ఒకటికి	
"తిరువత్తూర్"	రు 520 0 0
నరసారావుపేట"	రు 530-0-0

కంచదార

ప్యారీ	102-0-2
మోతీహారి	రు 103 12-1

హైదరాబాదు (ఉస్మాన్‌గంజ్) మార్కెటు ధరలు

(సవయిదారు గుర్జా బుర్రయ్యగారి వెంకటేశం)

హైదరాబాదు ఆగస్టు 1: బంగారం తులం 18 131-12-0 : వెండి 100 తు 218 0-0

పల్లా ఒకటికి పసుపు 70-80 పెసలు 55 60 కందులు 50-54: మినుములు 69 70 బంకలు 59-0-0 ఉలవలు 47-49 కందిపప్పు -69-0-0-71 కందిపప్పు దిన్నది 68 8-067 పెసరపప్పు 82 83 మినపపప్పు 108-110 వేరుశెనగపప్పు 95-100 ఆముదాలు 80-82 పెంకపండు 35 50 మిర్చి 120-155 కునుములు 52-53 దనియాలు 16 శెనగలు 30-32 ఆవాలు 14-16 ఉల్లిగడ్డ పల్లా 1 8 36 48 8 0

బొంబాయి వెండి బంగారు మార్కెటు

బొంబాయి, ఆగస్టు 1 నేటి మధ్యాహ్నం 2గం॥లకు బొంబాయివెండి-బంగారు మార్కెటు ధరలు వెండి (100 తు) రు 188-15-0, బంగారం (తు 1 కి) రు 114-1-0, సావరిన్ 1 కి రు 77-6-0

9 మందితో సంస్థాన ఎన్నికల సంఘం

అఖిల హైదరాబాదు కాంగ్రెసు సమావేశంలో మెజారిటీతో నిర్మాణం

హైదరాబాదు, జూలై 31: తొమ్మిదిమందితో సంస్థాన ఎన్నికల సంఘం నిర్మించడానికి అఖిల హైదరాబాదు కాంగ్రెసు సంఘంవారు నేటి సమావేశంలో మెజారిటీతో నిర్ణయించారు ఈ సంఘంవారు వచ్చేజనరల్ ఎన్నికలకు నిలువదలచుకొన్న అభ్యర్థుల దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించి, తమ సిఫార్సులతో కేంద్ర ఎన్నికలసంఘంవారికి పంపుతారు

హైదరాబాదు అడ్‌హాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులైన దిగంబరరావుబిందూగారు ఈ సంఘానికి ఎక్స్ అఫీషియో అధ్యక్షులుగా ఉంటారు

ఎనిమిదిమందితో నే ఈసంఘ నిర్మాణం చాలిదామన్న ప్రతిపాదన అదిలోనే ఓడిపోయింది

కాంగ్రెసు కార్యదర్శి మోహన్‌లాల్ గౌతమ్‌గారు నేటి సమావేశానికి హాజరై కార్యక్రమమంతా ఖర్చున నిర్వహించారు మొత్తం 326 మంది సభ్యులపైకి 310 మంది సభ్యులు నేటి సమావేశానికి హాజరైనారు

భారతజాతీయ కాంగ్రెసు కార్యవర్గంవారు సంస్థానకాంగ్రెసు సంస్థాపన ఎన్నికలవిషయమై ఇదమిత్థంగా తీర్మానించేవరకూగాని, లేదా ప్రదేశ కాంగ్రెసుకు అఖిల హైదరాబాదు కాంగ్రెసు కమిటీవారు కొత్త కార్యనిర్వాహక వర్గాన్ని ఎన్నుకొనేదాకాగాని ఈ ఎన్నికల సంఘనిర్మాణాన్ని వాయిదా వేయవలసిందిగా హైదరాబాదు కాంగ్రెసు సమావేశంలో ప్రతిపాదించిన తీర్మానంకూడా వీగిపోయింది

ఈ ఎన్నికల సంఘానికి మొత్తం ఈ క్రింది 11 పేర్లు ప్రతిపాదింపబడ్డాయి శ్రీయుతులు స్వామీ రామానందతీర్థ, కొండావెంకటరంగారెడ్డి, డాక్టరు యం చెన్నారెడ్డి, డా॥ జి యస్ మేల్కోటే, ముకుందరావు కెడగాంకర్, పి హనుమంతరావు, విరూపాక్షప్ప, పుల్లారెడ్డి, కె వెంకటరామారావు, జి రామాచారి, పండిట్ నరేంద్రజీ

ఎన్నికల్లో మొత్తం ఎనిమిదిమందికి గాను ఇద్దరే ఇద్దరు (కొండా వెంకటరంగారెడ్డి పి హనుమంతరావుగార్లు) మాత్రమే మూడింట రెండువంతుల మెజారిటి సంపాదించగలిగారు. అందువల్ల సింగిల్ ట్రాన్స్‌ఫరబుల్ వోటు పద్ధతిని ఎన్నికలసంఘాన్ని ఎన్నుకోవడానికి అఖిల హైదరాబాదు కాంగ్రెసువారు నేటిరాత్రి 11 గంటలకు ఉపక్రమించారు ఫలితాలు రేపుఉదయం ప్రకటింపబడవచ్చు

పనిలో పనిగా ఈసమావేశం బారు రాజా బహదూర్ ఎన్, ఆరావముడు అయ్యంగార్, రాజా బహదూర్ విశ్వేశ్వరనాథ్, ఆబూ పయిద్ మీర్జాగార్లతో ఎన్నికల ట్రిబ్యూనలును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు బికానాబాదులో హైదరాబాదు కాంగ్రెసు హాడ్‌హాక్ కమిటీవారు ఏకగ్రీవంగా ఎన్నుకున్న క్రెడెన్షియల్స్ సంఘాన్ని ధ్రువపరిచారు క్రెడెన్షియల్స్ సంఘంలో మాడపాటి హనుమంతరావు, రామకృష్ణధూత్, కె వైద్యనాథన్, యస్ నరోత్తమరెడ్డి, గోవిందదాసు మొదలైనగార్లు మొత్తం 5 మంది ఉన్నారు

ఎన్నికలసంఘానికి ఎన్నికైన సభ్యులు

హైదరాబాదు, ఆగస్టు 1. నిన్న రాత్రి జరిగిన సింగిల్ ట్రాన్స్‌ఫరబుల్ వోటింగులో ఈ క్రిందె ఎనిమిదిమందీ ఎన్నికల సంఘానికి ఎన్నికైనారు శ్రీయుతులు 1. యం పుల్లారెడ్డి, 2 డాక్టరు చెన్నారెడ్డి, 3 స్వామీ రామానందతీర్థ, 4 ముకుందరావుపడగోంకర్, 5 డాక్టరు జి. యస్. మేల్కోటే, 6 విరూపాక్షప్ప, 7 కె వెంకటరామారావు, 8 వెంకటరంగారెడ్డి

అడ్‌హాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బిందూగారు ఈ ఎన్నికల సంఘానికి ఎక్స్ అఫీషియో అధ్యక్షులుగా ఉంటారు

ఇందులో ఆంధ్ర ప్రాంతం వారు నలుగురు, కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాలవారు చెరి ముగ్గురు

ఇందులో 5 గురు స్వామీజీ వర్గంవారు అయినట్టు రాజకీయవర్గాలవారు చెబుతున్నారు

పాతవైషమ్యాలు మరచి పొమ్మని గౌతమ్ ఉద్బోధ

హైదరాబాదు, ఆగస్టు 1. నేటి ఉదయం అఖిల హైదరాబాదు కాంగ్రెసు కమిటీ సమావేశంలో కాంగ్రెసు కార్యదర్శి గౌతమ్‌గారు ఉపన్యసిస్తూ, చిన్న చిన్న వైషమ్యాలు మరచి పొమ్మనీ, సంస్థాన ప్రజల పాముదాయక క్షేమానికై కలిసి కట్టుగా పాటుపడండనీ హైదరాబాదు కాంగ్రెసువారులను కోరారు

రాత్రి వోటింగులో గెలిచినవారి పేర్లు ప్రకటిస్తూ గౌతమ్‌గారింకా ఇలా అన్నారు. "ఎలానో ఎన్నికల సంఘం ఏర్పాటయింది కాబట్టి ఇంకా మరి వర్గవైషమ్యాలు అంతరించి పోవాలి సంస్థాన కాసన సభకు పరిణామ అభ్యర్థులు ఎన్నికయ్యేటట్లు వారందరూ కలిసి కృషి చేయాలి" హరిజనుల పక్షాన, మహిళా జనం పక్షాన, తితిమా మైనారిటీల పక్షాన గెలిచిన సభ్యులు ఎన్నికయ్యేటట్లు చూడవలసిందిగా గౌతమ్‌గారు ఎన్నికల సంఘ సభ్యులను కోరారు

సంస్థ ఎన్నికలు

కొత్త ప్రజల కాంగ్రెసు సంఘాన్నీ, దాని కార్యవర్గాన్నీ ఎన్నుకొనేటందుకై సంస్థానంతో సంస్థ ఎన్నికలు జరిపించడం కష్టసాధ్యమైన విషయమని కాంగ్రెసు కార్యదర్శి గౌతమ్‌గారు నేటిదినం పి టి ఐ విలేఖరితో మాట్లాడుతూ చెప్పారు అయినా, అందును గురించిన అంతిమ నిర్ణయ బాధ్యత కాంగ్రెసు కార్యవర్గంమీద ఉన్నదని ఆయనఅన్నారు

శ్రీ వెంకటరంగారెడ్డి వర్గంవారేమో సంస్థ ఎన్నికలు వెంటనే జరిగి తీరాలంటున్నారు స్వామీజీ వర్గంవారేమో ఆ ఎన్నికలు జనరల్ ఎన్నికలు పూర్తిఅయేదాకా వాయిదా వేయాలంటున్నారు అడ్‌హాక్ కాంగ్రెసులో చాలామంది కూడా వాయిదా పక్షంగానే మొగ్గుతున్నారు.



గూడూరులోని పొగాకు గనులను కేంద్ర పరిశ్రమలమంత్రి, రాష్ట్ర గ్రామోద్ధరణ మంత్రి వి పరమేశ్వరంగార్లు ఇటీవల సందర్శించినప్పుడు తీసిన ఫోటో, కేంద్ర మంత్రి జగ్జీవన్‌రాం, రాష్ట్ర మంత్రి వి పరమేశ్వరగారు కలెక్టరు తోగప్ప, గని యజమాని గోగినేని వెంకటేశ్వరరావు, పార్లమెంటు సభ్యులు వంగల్లు కోదండరామారెడ్డి, అప్పికట్ల తోపప్ప, కాన్సిల్ సభ్యుడు వేలూరు సుబ్బరామిరెడ్డి, గని ఉద్యోగులు ఇందులో ఉన్నారు

'ములుకోల' పత్రికపై మేజస్ట్రీటు ఉత్తర్వు

హైకోర్టులో పిటిషన్ దాఖలు

మదరాసు, జూలై 31 విజయవాడ డివిజనల్ మాజిస్ట్రీటు శిక్షన్ 144 (2) క్రింద పోలీసు ఆఫీసర్లు, ప్రభుత్వ ఉద్యోగులను గూర్చి ఏ విధమైన విమర్శా చేయకూడదని జారీచేసిన వుత్తర్వుపై "ములుకోల పత్రికా సంపాదకులు శ్రీ బండిబుచ్చయ్యగారు పెట్టుకున్న క్రిమినల్ రివిజన్ అర్జీని నేడు హైకోర్టులో దాఖలు చేసుకొని కోర్టేసు ఇచ్చుటకు వుత్తర్వు చేసి కేసును ఆగస్టు 16 వ తేదీకి వాయిదా వేశారు అర్జీదారు కోరినట్లు స్టే ఇచ్చుటకు నిరాకరించారు

"ములుకోల" విజయవాడ నుండి వెలువడే ఒక తెలుగు వారపత్రిక, శ్రీ బండి బుచ్చయ్యగారు దానికి ఎడిటరు, ప్రింటరు.

కృష్ణా డిస్ట్రిక్టు పోలీసు సూపరింటెండెంటు, డిప్యూటీ సూపరింటెండెంటు, స్పెషల్ డి జె యస్ పి మొదలయిన పోలీసు ఆఫీసర్లు ఇతర ప్రభుత్వోద్యోగులను గూర్చి ఏ విధమైన విమర్శా చేయరాదని విజయవాడ సబ్ డివిజనల్ మాజిస్ట్రీటు సి ఆర్ పి 144 శిక్షన్ క్రింద వుత్తర్వుజారీ చేశారు దానిమీద శ్రీబండి బుచ్చయ్యగారు పెట్టుకున్న రివిజన్ అర్జీని న్యా॥ శ్రీ పంచాపకేశ అయ్యర్ దాఖలు చేసుకొని విచారణను ఆగస్టు 16 తేదీకి వాయిదా వేశారు

సబ్ డివిజనల్ మాజిస్ట్రీటు వుత్తర్వు రాజ్యాంగం క్రింద పత్రికా రచయితలకు వ్యతిరేకంగా వున్నదనీ, విమర్శించేహక్కు వున్నదనీ శ్రీ బుచ్చయ్యగారు అర్జీలో విన్నవించుకున్నారు

పోలీస్ పోలీసులపై నిరాధారము లైన ఆరోపణలు చేయబడ్డాయని "ములుకోల" సంపాదకునిపై పోలీసు చట్టం శిక్షన్ 47 క్రింద మోపిన కేసును విజయవాడ మేజస్ట్రీటుబద్దనుండి అడిషనల్ సెషన్సు జడ్జిబద్దకు గాని లేదా మరొకజిల్లాకుగాని మార్పించవలసిందని శ్రీ బుచ్చయ్యగారు పెట్టుకున్న అర్జీని న్యా॥ పంచాపకేశ అయ్యర్ దాఖలు చేసుకొని దరిమిలా తర్కమును నిలుపుచేస్తూ వుత్తర్వు ఇచ్చారు

బుధవారంనాడు హైకోర్టు న్యా॥ పంచాపకేశ అయ్యర్ శ్రీ బండి బుచ్చయ్యగారు పోలీసుచట్టం శిక్షన్ 47 క్రింద తమపై మోపిన కేసును విజయవాడ మాజిస్ట్రీటుకోర్టు నుండి ట్రాన్స్‌ఫర్ చేయగోరుతూ పెట్టుకున్న మరొక అర్జీనికూడా దాఖలుచేసుకొని పై ఇచ్చారు. పిటిషనర్ తరపున శ్రీ కె సూర్యనారాయణగారు అడ్వకేటుగ పనిచేశారు.

మద్రాసు, జూలై 31: పాలేసువరద మూలంగా, విజయవాడ హైదరాబాద్ రోడ్డు విజయవాడకు 51 మైళ్ల దూరంలో గండి పడింది గండి పూడ్చుటకు వారం రోజులు పడుతుంది

రాయలసీమలో నిర్మాణ కార్యక్రమం

గాంధీస్మారకనిధి సంఘానికి కార్యకర్తల సూచనలు

ఆదవాగ్రామం, జూలై 24 రాయలసీమ నిర్మాణ కార్యకర్తలు యీ 21 వ చాగలమర్రిలో గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారి అధ్యక్షతన సమావేశమై గాంధీ స్మారకసంఘం వారు అధికారమంతా కేంద్రీకరించుకొన్నందుకు తమ నిరసన వెల్లడించారు గాంధీ స్మారకనిధి సహయంతో రాయలసీమ దినుక కార్యక్రమం జరిగేటట్లు సూచించామని పలహా సంఘంవారిని కోరుతూ ఒక తీర్మానం చేశారు. హిందూపురంలోని సేవామందిరంలో ప్రాతిపదిక విద్యలో శిక్షణ, తిమ్మాపురంగ్రామ సేవామందిరంలో చర్మకారవృత్తి శిక్షణ, గ్రామసేవా విద్యాబోధనలు, కడపజిల్లా ఆనందాశ్రమంలో వ్యవసాయపనిముట్ల వుత్పత్తి దార్లకు తర్ఫీదు, గ్రామసీమ లేక విద్యాబోధన, వ్యవసాయం, గాంధీజీ ఆదర్శాలను ప్రచారంచేసే కార్యక్రమాలు జరిపించాలని నిర్మాణ కార్యకర్తలు వాంఛిస్తున్నారు తమచే ఆత్మకూరులో సుగాలీ, చెంచులకు ప్రాతిపదిక పాఠశాల నిర్వహింపచేయమని కూడా కోరారు ఎర్రగొండపాలెం, ముస్నెల్ల, అర్కటవేముల, పలుగురాళ్లపల్లె ఫీర్కాలలో ఖాదీ వుద్యమానికి సహాయం చేయమన్నారు నిర్మాణ కార్యక్రమం ఆచరించే ఆశ్రమాలకు, సంస్థలకు స్మారకనిధి మండి ధనసహాయం లభించేటట్లు చేయమని నిధి నిర్వహణ సంఘంవారిని కోరారు అధ్యక్షుడుగా గా హరిసర్వోత్తమరావు, ప్రధాన కార్యదర్శిగా వి. వీరబ్రహ్మం, సంయుక్త కార్యదర్శిగా ఆల్ కె రామలింగారెడ్డి గార్లను, కార్యవర్గసభ్యులుగా మరి 7 మందిని ఎన్నుకొన్నారు.

మంత్రిమీద కోర్టు ధిక్కారారోపణ

హైదరాబాదు హైకోర్టులో రజ్వీ దరఖాస్తు దాఖలు

హైదరాబాదు, జూలై 31 'మాజీ మంత్రుల కేసు' ముద్దాయిల్లో ఒకడైన సయ్యద్ కాశింరజ్వీ నేటిదినం హైదరాబాదు హైకోర్టులో హైదరాబాదు విద్యామంత్రిమీదా, విద్యాశాఖ కార్యదర్శిమీదా, 'ఇజ్జే పరియన్' (పౌర విజ్ఞానం) అనే గ్రంథాన్ని రచించిన ఆంధ్ర విద్యాలయ ఉన్నత పాఠశాల పంతులైన సి బి అప్పారావుగారిమీదా కోర్టు ధిక్కారారోపణ చేస్తూ ఒక అర్జీ దాఖలు చేశారు

సదరు పుస్తకం సంస్థాన పాఠశాలల్లో పాఠ్యగ్రంథంగా ప్రభుత్వం వారు నిర్ణయించారనీ, అందులో ఒక ప్రకరణమందు పోలీసుచర్యకు పూర్వం జరిగిన తిమయోక్కా, రజాకార్లయోక్కా కొన్ని వర్ణన ప్రస్తావన చేయబడిందనీ, వాటిలో చాలాభాగం ఇంకా కోర్టులో విచారణయందున్నదనీ ఇదివరకే తమపట్ల అపోహపాలైయున్నవారికి — ముఖ్యంగా న్యాయమూర్తులకు మరింత అపోహ పడడానికి అవకాశ మివ్వకుండా కాబట్టి అందు కాస్కార మిచ్చిన పైవారిమీద కోర్టు ధిక్కారానికి చర్య తీసుకోవలసిందని రజ్వీ కోర్టువారిని కోరారు

ప్రధాన న్యాయమూర్తి ఆర్ యన్ నాయక్‌గారు అర్జీని దాఖలు చేసుకొని, అడ్వొకేట్ జనరల్‌కు నోటీసు లివ్వడానికి ఉత్తర్వు చేశారు ఆగస్టు 9-వ తేదీనాడు ఈ అర్జీ విచారణకు తీసుకోబడుతుంది.

పశ్చిమ గోదావరి జిల్లాలో అతివృష్టి

భీమవరం తాలూకాలో వరి పైర్లకు విపరీత నష్టం

భీమవరం, జూలై 28 భీమవరం తాలూకాలో ఈ వర్షాలవల్ల కల్గిన నష్టాన్ని తాలూకా రైతు కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి దోసా విష్ణున్నారాయణగారు ఇలా ప్రకటిస్తున్నారు—

ఈ17 వ తేదీ లగాయతూ, 24 వ తేదీ వరకూ, అపరిమితంగా కురిసిన వర్షాల వల్ల, ఎర్రకాలువ యనమదురు మురుగు కాలువ పొంగుట చేతను, కొల్లేరునీరు ఉప్పు టేరుకు ఎగదన్నుట చేతా, ఆయా గ్రామాలలో వరిపైర్లు జలమయమై పోయినవి ఎన్నడూ నీటిముంపు ఎరుగని ఉండి ఫీర్కా, యండగండి, కొండోవపాడు, సైపవగయిరా గ్రామాలలోనూ ఉప్పు టేరు పొంగువల్ల ఆకురేడు ఫీర్కా గ్రామాలలోనూ, వరిపైర్లు మునిగిపోయినవి యీ విధంగా తాలూకా ఆయకట్టు మొత్తం 150 వేల యకరాల లోనూ 50 వేల ఎకరాల వరిపంట భూమి జలమయమైంది "

మా విలేఖరి యిలా తెలుపుతున్నారు

"గత వారంలో అత్యధికంగా కురిసిన వర్షంవల్ల గొంతేరు, నుమ్మలూడి పోల్ మురుగుకాల్వలున్నూ, తాళేరు యనమదుర్రు, రాయలంపొండాడు, రుద్రాయికోడు మురుగుకాల్వలున్నూ, కొల్లేటిమంచిచచ్చిన మురుగుకాల్వ, విపరీతంగాపొంగి 40 వేల ఎకరాల భూమిని ముంచివేశాయి. ఇవన్నీ కొత్తగా ఊడ్చిన పొలాలగుటచేత వరి నారు పూర్తిగా కుళ్ళిపోయింది కొన్ని గ్రామాలలో యింకా మునిగిపోయినవి. ప్రజలు నిరాశ్రయులై వాపాయిబ్బంది పడుతున్నారు ఇంకా పాస కాలవసిన భూమి 10 వేల ఎకరాలు దిగబడిపోయినట్లు తెలుస్తున్నది.

ఈ పరిస్థితి యిలాఉండగా రోజూ లారీలమీద ఏలూరు రైసు పూలు డిపోకు బియ్యం ఎగుమతి చేస్తున్నారు సుమారు 8 లారీలు పనిచేస్తున్నవి ఈ పట్టణంలోఉన్న గరిక పన్నంబియ్యం మాత్రమే ఉన్నవి. మిగతా సన్నబియ్యం ఏలూరు రవాణాఅవుతున్నవి

ఈ ఎగుమతులు, వర్షంవల్ల పంట నష్టం చూచి ప్రజలు ఆందోళన పడుతున్నారు

విశాఖరేవు కార్మికుల సమ్మెవాయిదా

విశాఖపట్టణం, జూలై 31 ఈ రేవు కార్మికులు తాము రేవు ప్రారంభింపనిశ్చయించుకొన్న సమ్మెను, రైల్వే కార్మికుల సమ్మెకొఱకు అనగా ఆగస్టు 27 వ తేదీకి వాయిదా వేసుకొన్నారు.

మేనేజ్‌మెంటుకు, కార్మికులకు మధ్య పరిష్కారం కాకుండా ఉన్న విషయాలను సంప్రదింపుల ద్వారా సమరసంగా పరిష్కరించుట కేమైనా అవకాశమున్న దేమో ప్రయత్నించుటకు, జనరల్ మేనేజర్ బర్లీ సుముఖంగా ఉన్నట్లు తెలుస్తున్నది ఇందు నిమిత్తమే, జనరల్ మేనేజర్ బర్లీ, రేవు కార్మిక యూనియన్ అధ్యక్షుడైన వి యస్. మల్లిఖార్జునరావుగారిని ఆహ్వానించినట్లుగూడ తెలుస్తున్నది జనరల్ మేనేజరు త్వరలో పనికలకత్తా వెడుతున్నారు సమ్మె ప్రారంభించడానికి న్యాయచట్టం రీత్యా ఆరు వారాల గడువు యివ్వాలి ఆ గడువు రేపటితో తీరిపోతుంది. రేవు కార్మికులు సమ్మెను వాయిదా వేయడమే గాదు, అసలు విరమించుకొన్నట్లేనని, హార్బరు అధికారులు అంటున్నారు

ప్రధాన మంత్రి విజ్ఞప్తిని పురస్కరించుకొని, నౌకాపనివాళ్ల తాలూకు రెండు యూనియన్లు సమ్మెను విరమించాయి. (స్వ. వి.)

తూర్పు కృష్ణా జిల్లా కాంగ్రెసుపంచాయితీలు

ఎన్నికోద్యోగుల నియామకం

బందరు, జూలై 30 తూర్పు కృష్ణాజిల్లాలో కాంగ్రెసు ప్రాథమిక పంచాయితీ ఎన్నికలను నిర్వహించుటకుగాను, దివి తాలూకాకు బాదర్ల నాగన్న, బందరు తాలూకాకు యర్రంశెట్టి కృష్ణమూర్తి, గుడివాడ తాలూకాకు పత్తా రామకృష్ణయ్య కైకలూరు తాలూకాకు, కళారి సీతారామయ్యగారలు ఎన్నికోద్యోగులుగా నియమింపబడిరి ఈ ఎన్నికలలో పాల్గొనదలచినవారు 2-8-51 లోగా నామినేషన్లు దాఖలు చేసుకోవాలి ఎన్నికల్లలు దివి తాలూకాకు దల్లపల్లి బందరు తాలూకాకు బందరు కైకలూరు తాలూకాకు కైకలూరు పంచాయితీబోర్డు కార్యాలయము గుడివాడ తాలూకాకు తాలూకా కాంగ్రెసు కార్యాలయము నిర్ణయించబడినవి

తాడేపల్లిగూడెం తాలూకా

తాడేపల్లిగూడెం, జూలై 31 ఈ తాలూకా కాంగ్రెసు సంఘంలోని 36 స్థానాలకు నిన్న ఎన్నికోద్యోగి పి రామచంద్రరావుగారి యెదుట 76 నామినేషన్లు దాఖలు చేయబడినవి. జిల్లాకాంగ్రెసు సంఘంలో యీ తాలూకాకు ఉన్న 18 స్థానాలకు 30 నామినేషన్లు దాఖలు చేయబడినవి ఎన్నికలలో పోటీ తీవ్రంగా ఉంటేటట్లు తెలుస్తున్నది ఈ నామినేషన్లు దాఖలయ్యే సందర్భంలో జిల్లా రిటర్నింగు ఉద్యోగి పేడూరి జాగేశ్వరరావుగారు గూడా హాజరైనారు. (స్వ వి)

పశ్చిమకృష్ణా జిల్లా, తాలూకా కాంగ్రెసుఎన్నికల కార్యక్రమం

విజయవాడ, జూలై 31 పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెసు ఎన్నికాధికారి ఆలపాటి వెంకట్రామయ్యగారు దినుక కార్యక్రమం ప్రకటించారు

జిల్లాతాలూకా కాంగ్రెసు సంఘాలకు నామినేషన్లు ఆగస్టు 2 వ స్వీకరిస్తారు వీటి పరిశీలన 4 వ జరుగుతుంది ఉపసంహరణలకు 6 వ తేదీ వరకు గడువు యిచ్చారు పోలింగ్ 12 వ ఆయా తాలూకాల ముఖ్యపట్టణాలలో (టావెల్స్ బంగళాల్లో జరుగుతుంది

ఖాళీగా వుండిపోయినపంచాయత్ స్థానాలన్నిటికీ ఎన్నికలు విన్నిటితో ముగిసినట్టయి (స్వ వి.)

కర్నూలు జిల్లా కాం. ఎన్నికలు

కార్యక్రమంలో మార్పు

విజయవాడ, ఆగస్టు 1 ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి అట్లూరి పట్టాభిరామారావుగారు దినుక ప్రకటన చేస్తున్నారు

"కర్నూలుజిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శంకరరెడ్డిగారు ప్రజాపార్టీలో చేరి, ఇప్పుడు జిల్లా కాంగ్రెసు ఎన్నికలు జరిపేందుకు కావలసిన దస్తావేజులు ఏవీ లేవంటున్నారు జిల్లా కాంగ్రెసు కార్యదర్శిగారు కనుపించలేదు జిల్లా కాంగ్రెసు కార్యాలయానికి తాళాలు వేసివున్నాయి. ఈ కారణాలచేత ఎన్నికోద్యోగి కాసు బ్రహ్మానందరెడ్డిగారు అనుకున్న ప్రకారం ఎన్నికలకై దినుక కార్యక్రమం నిర్ణయించబడింది. నామినేషన్లు యీ 8 వ స్వీకరించి, వాటిని 9 వ పరిశీలిస్తారు 10 వ పుపసంహరణలకు అవకాశ మిచ్చారు. ఎన్నికలు 17 వ జరుగుతాయి. కర్నూలు జిల్లా కాంగ్రెసు సంఘం తాలూకు పూర్తి అధికారాన్ని నిర్వహిస్తున్న బ్రహ్మానందరెడ్డిగారు జిల్లా కాంగ్రెసు కమిటీ నియోజకవర్గాల జాబితాను యీ 7 వ తేయారు చేస్తారు

ఈ 11 వ తేదీన గుంటూరు జిల్లాబోర్డు అధ్యక్షుని ఎన్నిక

తెనాలి, జూలై 27 ఆగస్టు 11 వ తేదీన గుంటూరు జిల్

ప్రకటన

సిరిసిల్లాలో (నిజాంసంస్థానం) మా ఆంధ్ర దైనిక, సచిత్ర వార, భారతి మాసపత్రికలను వారి స్వంతబాధ్యతపై విక్రయించుటకు శ్రీ త్రిగా శ్రీ నిజామ్ రావేశంగారిని 1-8-1951 నుండి నియమించడమైనది

* * *

పేటపాలెంలో (గుంటూరుజిల్లా) మా ఆంధ్ర దైనిక, సచిత్రవార, భారతి మాసపత్రికలను వారి స్వంతబాధ్యతపై విక్రయించుటకు శ్రీ M సుబ్బారావు గారిస్థానే శ్రీ T వారాయణస్వామి నాయుడుగారిని 1-8-1951 నుండి నియమించడమైనది.

* * *

కావలెను

ఈ క్రింది స్థలములలో మా ఆంధ్ర దైనిక, సచిత్ర వార, భారతి మాసపత్రికలను వారి స్వంతబాధ్యతపై విక్రయించుటకు న్యూస్ వెండర్లు కావలెను

1 తుంగళగిరి (గుంటూరుజిల్లా)
2. దుగ్గిరాల ,,

మే నే జ రు,
ఆంధ్రపత్రిక.

ఘనసారచందిని

ఎరువు, తెలుపు, పసిమి, మరుకుగల త్రీం తుమమవ్యాధులను అణచును సీసా 2/4 అనుపానమునకు పండని అత్తరు సీసా రు 1/- పోస్టేజి ప్రత్యేకం పి. కే ఏ అండ్ కంపెనీ, ఆయుర్వేద మహాఔషధ. పెరిదేవి (నెల్లూరు జిల్లా)

తెనాలి డిటి ముసి కోర్టులో

O. P. 19/51.

పిటిషనర్లు: 1 జక్కా వెంకటనారాయణ రావు మైనరు నాలి తల్లి అన్నపూర్ణమ్మ, 2 జక్కా అన్నపూర్ణమ్మ

రెస్పాండెంట్లు: 1. జక్కా కృష్ణమూర్తి; 2 యీ కూచుమాయమ్మ; 3 యీ అనసూయా దేవి

పిటిషనర్లు లేటు జక్కా

లక్ష్మీనారాయణకు రావలసిన బాకీలు వసయిరాక రాబట్టుకొనుటకు సర్టిఫికెట్టు నిమిత్తము దరఖాస్తు చేయగా, కోర్టువారు జోటీసు నిమిత్తము 7-8-51 తేదికి వాయిదా వేసినారు. గాన ఆక్షేపణలు గలవారు ఆ రోజు పుదయము 11 గంటలకు పైకోర్టుకు హాజరై తెల్పుకొనియెడల పరోక్షముండు తీర్మానించబడును

గుంటూరు రాజేశ్వరావు,
పిటిషనర్ల తరఫు వకీలు.

ఇనప సామానులు

గుజ్జంబాడాలు, ఎడ్డుబాడాలు, బూట్ హీల్ టిప్పు, పౌవల్ పీన్నులు, బ్లూకట్ టాప్సు, స్క్రూలు, హెయిర్ పెయిల్సు, స్క్రూలు, బందులు. బోల్టులు, పట్టు, వజ్రంగిన పనిముట్లు, అపరాళ్లు, తీగమేకులు అన్ని విధము అయిన డ్రైస్ డ్రిల్లులు మా వద్ద దొరకును.

B A Hardware Mart Ltd,
157, Khokha Bazar,
BOMBAY 3.

"బ్రాహ్మీ టేబ్లెట్సు"

నత్తి మూగ మొద్దుమాట హీనస్వరం, మూర్ఖు, హిస్టీరియా, వెర్రి నిద్రలేమి వగైరా శిరోరోగములకు, జ్ఞాపకశక్తి బుద్ధిలేమువొనగూను విద్యార్థి, వర్తక ఉద్యోగులకు అమృతోపమానమైనది 80 టేబ్లెట్సు. పోస్టుఖర్చుతో రు 5-0-0 అలిఖిత మెడికల్ బ్రోర్సు. రాజమండ్రి

ALL AT
Concession Rates
Alarm Time Piece
4 Dial 20/-
Superior 22/-
Each Gtd 5 years,
REAL SWISS
WATCHES
Gtd. 5 Years

YOUNG INDIA WATCH Co
POST BOX No 6744 CALCUTTA 7

దేశాభివృద్ధిలో ఇంజనీర్ల బాధ్యతలు

నూతన భవన ప్రారంభోత్సవం గోపాలరెడ్డిగారి ఉద్బోధ

మదరాసు జూలై 31 ఇండియా ఇంజనీర్ల ఇన్‌స్టిట్యూట్ మదరాసు కేంద్రం నూతనభవన ప్రారంభోత్సవమును మదరాసు ఆర్థిక మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు నిన్న సాయంత్రం చేపాకు ఆడమ్సు రోడ్డులో జరిపారు

మదరాసు కేంద్రం అధ్యక్షుడు శ్రీ యం. యస్ తిరుమల అయ్యంగారు స్వాగతం చెబుతూ ఇంజనీరింగ్ శాస్త్రపు ఆధునిక పరిశోధనల విజ్ఞానమునకు యీ భవనము నిలయమై వుండగలదని చెప్పారు ఇంజనీర్లు శాస్త్రవిషయాలు చర్చించటానికి సమావేశాలు జరుపుటకును, గ్రంథాలయం నెలకొల్పుటకును, యీ భవనం ఉద్దేశింపపడినదని వారు అన్నారు

తరువాత ఆర్థికమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు భవనం శాశ్వతరీతి ప్రారంభోత్సవం జరిపారు పబ్లిక్ వర్కుస్ మంత్రి శ్రీయం భక్తవత్సలంగారు భవన నిర్మాతల గౌరవార్థం నెలకొల్పిన స్మారక చిహ్నమును జహీర్గతిం గావించారు ఇంజనీర్ల విజ్ఞానవిలయమను ఈ భవనమును అతిస్వల్పకాలంలో నిర్మించగల్గిన నిర్మాతల సేవను ప్రస్తుతించి, జ్ఞాపకముంచుకొనుటకు ఈ స్మారకము సహాయపడుతుందన్నారు.

తరువాత గోపాలరెడ్డిగారు ప్రసంగిస్తూ ఇలా చెప్పారు: "ఇంజనీర్లు ఆధునిక పద్ధతులు, శాస్త్రవిధానాలతో భవనాలు తెలిసికోవడం చాలా అవసరం. ప్రపంచ వివిధప్రాంతాలలో జరిగే అనేకపరిశోధనల పరిజ్ఞానాన్ని ఇంజనీర్లకు లభించకచేయడానికి భవనం సహాయకారి కాగలదు. జాగ్రత్తగా దాని నిర్మాణం = ఎంతైనా అవసరమే మదరాసు విశ్వవిద్యాలయం వారు కూడా యిటీవల ఇంజనీరింగ్ విద్యలో పోస్టు గ్రాడ్యుయేట్ శిక్షణ పరిశోధనలకు ఏర్పాటు చేసివుండడం ప్రశంసార్హమైనది.

ప్రాజెక్టులు

ఇంజనీర్లకృషి లేకపోతే అభివృద్ధి వుండదు. దేశాభ్యుదయానికి కారకమైన పలు ఇరిగేషను హైడ్రో ఎలెక్ట్రిక్ ప్రాజెక్టుల నిర్వహణం వారు జరుపవలసి వున్నది తప్పనిసరి, దేశసంపత్తి హెచ్చుతుందనే తలంపుతో ప్రజల అవసరాలకు కావలసిన ప్రాజెక్టులను వ్యయం ఎక్కువైనప్పటికీ, ప్రభుత్వం తలపెట్టి పూర్తిచేస్తున్నది ఇంజనీర్లు ఈ ప్రాజెక్టులను సాధ్యమైనంత తక్కువ వ్యయముతో నిర్వహించగల్గితే ప్రజలకు ఊరట మరమ్మత్తు కాకుండా మాత్రం వుండకుండా నిర్మాణ శాస్త్రంగా మారాలి మన దేశంవంటి పేదదేశంలో ప్రతి గ్రామానికి ఒక మంచి ఎలిమెంటరీస్కూలు భవనము, చక్కని ఆసుపత్రి ఏర్పాటు చేయడానికి విశేషకృషి పడుతుంది ఢిల్లీ ఇంజనీరింగ్ ప్రదర్శనంలో మెప్పుపడినవి మదరాసు ఇంజనీర్లు తమ ఖ్యాతిని వృద్ధి పరుచుకోవాలి. జాతీయ ప్లానింగ్ కమిషను పంచవర్ష ప్రణాళిక క్రింద మదరాసు రాష్ట్రానికి ప్రత్యేకింపబడిన 187 కోట్ల రూపాయలను సద్వినియోగమగాన, ప్రజోపయోగకరమైన మార్గంలోనూ ఉపయోగించే బాధ్యతని ఇంజనీర్లపై వున్నది మీరు దేశభక్తితో ఈ ప్రాజెక్టు పనులను ఆదర్శవంతముగా నిర్వహించ గల్గితే మేము ఎన్నికల్లో వెగ్గలము" అని చెప్పారు

శ్రీ యం. ఆనందరావుగారు కార్యదర్శి వందనము అర్పించారు

పరిశ్రమల మంత్రివద్దకు రజకుల తరఫు రాయబారం

సామర్లకోట రజకజన సేవాసంఘం తరఫున బి. ఎల్ ఎన్ శాస్త్రి, వి నారాయణమూర్తిగార్లు పరిశ్రమలశాఖ మంత్రిగారిని గతవారం కలుసుకొని బట్టల పోడా దొరకక రజకులుపడే ఆవస్థలను వివరించారు సోడా విరివిగా సరఫరా చేయించి రజకసంఘాల ద్వారా పంపిణీ చేయించమని అర్థించారు పోడాకోటా హెచ్చించమని కేంద్రప్రభుత్వానికి వ్రాస్తామని రజక సంఘంద్వారా పంపిణీకి ఏర్పాటు చేస్తామని మంత్రిగారు చెప్పారు

ఎడ్ల ధరలు

జూలై 21 తో అంతమైన వారంలో రాష్ట్రంలోని వివిధ కేంద్రాల్లో జత ఎడ్ల ధరలు ఈవిధంగా వున్నాయి

విజయనగరం మొదటి తరగతి 2 నుండి 4 సు పళ్లు చేసినవి రు 950 లు, 4 నుండి 6 పళ్లు చేసినవి రు 1000 లు, పళ్లు అన్నీ చేసినవి రు 1050 లు రెండవ తరగతి రు 900 లు రు 950 రు 1000 లు హిందూపురం కేంద్రం నుండి ధరలు తెలియలేదు

ద్రాక్షారామం మొదటి తరగతి రు 1550 లు రు 1400 రు 1100 రెండవ తరగతి. రు 1100 లు రు 850 రు 650 లు

కమ్యూనిస్టు అరెస్టు

జగ్గయ్యపేట, జూలై 30. నందిగామ తాలూకా దెరువుకొమ్ముపాలెం రామిరెడ్డి అను కమ్యూనిస్టును, గుంటూరు జిల్లా పోలీసువారు పట్టుకొని, మొన్న తెదినం నందిగామ సబ్ మేజిస్ట్రీటు గారివద్ద హాజరుపరిచారు పెద్దాపురం ఖూనీకేసుల సందర్భంలో యితనిపై వారంట్లు ఉన్నట్లు తెలుస్తున్నది.

'రాష్ట్రం రాకపోతే ప్రాయోపవేశంతప్పదు'

గుంటూరు సభలో స్వామీ సీతారాం పునరుద్ఘాటన

గుంటూరు, జూలై 29 "ఆంధ్ర రాష్ట్రోద్యమంపట్ల ప్రభుత్వం అపమానిస్తున్నది. ఈ అవమానాన్ని ఆంధ్రులు సహించలేరు సకాలంలో ఆంధ్రరాష్ట్రస్థాపన జరుగకపోతే పరిస్థితులు విషమించి పోగలవు సత్యాగ్రహంలో చివరి ఆయుధమైన ప్రాయోపవేశాన్ని ప్రయోగించ పోరు నన్నాను నాయీ సంకల్పాన్ని, యిప్పటి పరిస్థితులలో, తిరుగులేదు" అని ఆంధ్రానంద యాత్రికుడు స్వామి సీతారాంగారు నిన్న దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులుగారి గృహావరణంలో ఏర్పాటైన సభలో పుద్ఘాటించారు.

రాయలసీమ జిల్లాలలో ఆంధ్ర రాష్ట్ర ప్రలోభం చేయటానికి కాలి నడకన యాత్రార్థియై స్వామి సీతారాం నిన్న నిక్కడకు వచ్చారు పరితోపాటు విజయాశ్రమ స్థాపకులు తుమ్మల దుర్గాంబ, తుమ్మల బసవయ్యగారు, పుష్పలూరి వెంకటకృష్ణయ్య, రాజా వరసింగరావుగార్లు కూడా యాత్ర చేస్తున్నారు సేతి పలపతి, డా॥ ఆమంచర్ల శేషాచలపతిరావు, ఆమంచర్ల గోపాలరావు ప్రభృతులు యాత్రీకబృందానికి స్వాగతమిచ్చారు దేశభక్త కొండా వెంకటప్పయ్యగారి కుమార్తె కొండా పార్వతీబాయిగారు యాత్రికులకు తమ యింట అతిథ్యమిచ్చారు. మధ్యాహ్నం 3 గంటలకు స్థానిక న్యాయవాద సంఘంతరిపున విష్ణుభొట్ల మూర్తి శాస్త్రాయణగారు స్వామిజికి సన్మానపత్రం సమర్పిస్తూ, న్యాయ వాదిగా చాలా తక్కువ కాలంలోనే అగ్రస్థానాన్ని అందుకొన్న సీతారాముశాస్త్రిగారు గాంధీ మహాత్ముని బోధనలనుబట్టి కృత్తివెంటి దేశసేవకు తమ జీవితాన్ని అంకితంచేసిన పుదంతం వివరించారు. ఆంధ్ర రాష్ట్రాన్ని ఆగస్టు 15 లోగా నిర్మించాలని భారత ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ న్యాయవాద సంఘంవారిచే స్వామిజి తీర్మానం చేయించారు ఆంధ్రరాష్ట్రం ఏర్పాటుచేయాలంటే ప్రభుత్వానికి మూడు కోజల వ్యవధి పరిపోతుందని విష్ణుభొట్ల సత్యనారాయణగారు భారత రాజ్యాంగాన్ని పదిని చెప్పారు పడింపల్లి లక్ష్మీనరసింహారావు, తూములూరి జాగభూషణం, దామరాజు పుండరీకాక్షుడుగార్లు స్వామిజికి కొన్ని సూచనలు చేస్తూ పోదర న్యాయవాదులకు విధి నిర్వహణంలో హెచ్చరికలు చేశారు

కారవా విశేషంలో కార్యదర్శి మంత్రి ప్రగడ సాంబశివరావుగారి కోరిక మేరకు స్వామిజి సర్వోదయ సందేశం వినిపించారు "గాంధీజి సిద్ధాంతాలను ఒక్కసూటలో చెప్పాలంటే సర్వోదయమని చెప్పాలి రెండు మాటలలో చెప్పాలంటే సత్యమును, అహింసను అనాలి పలు మాటలల్లో చెప్పాలంటే ఎన్నైనా గ్రంథాలు వ్రాయవచ్చు" సన్నాహం ఉన్నవ దంపతులు స్వామిజిని ఆకర్షించారు

అరండల్ పేట శ్రీ పవాతన ధర్మ మండలిలో అధ్యక్షురాలు కొండా పార్వతీబాయి గారు స్వామిజికి స్వాగతం పలికారు ఓటు చేసే హక్కును పొందిన మహిళలు పాలకులయ్యారని, అట్టి ఆంధ్ర మహిళలు స్వరాష్ట్ర సాధనకు ప్రభుత్వానికి తెలియచేయవలసిన తరుణం ఆసన్నమైనదని చెప్పి స్వామిజి వారి చేత ఆంధ్రరాష్ట్ర తీర్మానం చేయించారు

పురపాలక సంఘ భవనంలో అధ్యక్షుడు, పురాధ్యక్షులు పుప్పటూరి వెంకటపున్నయ్య, మేక పలాంగారు తదితర పభ్యులు స్వామిజికి స్వాగతమిచ్చారు ఆంధ్రరాష్ట్రం విషయంలో గుంటూరుపౌరుల అభిప్రాయ మిదమిద్దమని వ్యక్తం చెసినందుకు యీ పురపాలక సంఘాన్ని అభినందించి, యితర స్థానిక సంస్థలకు యీ పురపాలక సంఘం మార్గదర్శి అయినదని స్వామిజి అన్నారు

సాయంకాలం 6 గంటలకు దేశభక్తుని గృహ ఆవరణలో ఏర్పాటైన సభలో ఆంధ్రరాష్ట్ర సమస్య విషయంలో భేదాభిప్రాయాలున్న వారితో సహా అన్ని రాజకీయ పక్షాలవారు స్వామిజికి సన్మాన పత్రాలు సమర్పించారు స్వయంపాకుల శేషమ్మగారి ప్రార్థనల అనంతరం దేశరాజు కృష్ణశర్మగారి ప్రతిపాదనపై అధ్యక్షస్థానాన్ని పుప్పటూరి వెంకట పున్నయ్యగారు అలంకరించారు ప్రజా పార్టీ తరఫున పడింపల్లి లక్ష్మీనరసింహారావుగారు సన్మానపత్రం సమర్పిస్తూ పరిపుద్యమంలో తమ పార్టీకి పూర్తివిశ్వాసమున్నదన్నారు పట్టణ కాంగ్రెసు తరఫున చావలి సూర్యనారాయణగారు, భాషారాష్ట్ర సమితి వారు, ఆంధ్రమహాసభ సంయుక్త కార్యదర్శి మల్లెల శ్రీరామమూర్తి, గుంటూరు పట్టణ లాగుడుబండ్ల యూనియన్ కార్మిక సంఘం తరఫున దేశిరాజు కృష్ణశర్మగార్లు ప్రసంగించారు గుంటూరు తాలూకా వికృతకార్మిక సంఘం తరఫున ప్రసంగిస్తూ జొన్నలగడ్డ రామలింగయ్యగారు, కేవలం తీర్మానాలవల్ల పనులుజరుగక పోవచ్చునని, ప్రజలందరూ స్వామిజితో పాటు ప్రాయోపవేశం పూనేందుకు సిద్ధంగా వుండాలని హెచ్చరించారు. తదనంతరం సభలో పలాంగారు, సాహెబ్, అన్నాప్రగడ కామేశ్వరరావు, సుళ్ళపల్లి పున్నయ్యశాస్త్రి శీరం సుబ్బారావునాయుడు, కె వరసింగరావు, బాచిన సుబ్బారావు, వీరయ్య, బంధ్యాల వెంకటప్పయ్యశాస్త్రి, తూనుగుంట్ల వెంకటరావు, గుంటూరు అక్కేశ్వరరావు ప్రభృతులు పాల్గొన్నారు ఉద్రిక్తతతో స్వామిజి యీలా వుపన్యసించారు:

స్వాతంత్ర్యంవచ్చినాకాలంగెండ్లయినా యీనాటికి ఆంధ్రులు మాతృభాషలో పరిపాలన నడుపుకొనే అధికారం సంపాదించుకో లేకపోవటం సిగ్గుచేటు. దేశస్వాతంత్ర్యంకోసం ఆంధ్రులంతా చేసిన త్యాగాలకు యిది అగౌరవం ప్రజల సంఘటితశక్తి ఏనాయకుడైనా తెల ఒగ్గవలసిందే. సర్వోదయ మార్గాలలో ప్రజాభిప్రాయద్వారా ప్రజాపాలన సాగాలన్నది మొదటి సూత్రమైనందువల్లనే నేను ఆంధ్రరాష్ట్రాన్ని వాంఛిస్తున్నాను అనేక సంవత్సరాలుగా ఆంధ్రరాష్ట్రంకోసం కృషిచేస్తున్నాం కాబట్టి ముక్కుందుగా యీ రాష్ట్రం ఏర్పడాలి. తదనంతరం దేశంలోని అన్ని భాషాప్రాంతాలూ ఆయా భాషల్లో ప్రజాపాలన జరిపేటట్టు పొందాలి ఆగస్టు 15 లోగా ఆంధ్రరాష్ట్రం యిస్తున్నామని ప్రభుత్వం ప్రకటించాలి పరిహద్దు ప్రజలు ఏప్రాంతంలో వుండేదీ జనవాక్య నిర్ధారణద్వారా నిర్ణయించాలి హైదరాబాదును భాషాధారక ప్రాంతాలుగా విభజించటంలో గల చిక్కులను విచారించేందుకు ప్రతినిధుల సంఘాన్ని ఏర్పాటు చేయాలి ముక్కుందు తీగాదాలులేని ప్రాంతంతో ఆంధ్రరాష్ట్రాన్ని ఏర్పరచాలి ఆంధ్రరాష్ట్రం స్థాపించకపోతే పరిస్థితులు విషమించగలవు. సత్యాగ్రహంలో చివరి ఆయుధాన్ని నేనుప్రయోగిస్తున్నాను నాప్రాయోపవేశ దీక్షా సంకల్పానికి యిప్పటి పరిస్థితులలో తిరుగులేదు మహాయజ్ఞం ఆరంభం కాకున్నది నేనే మొదటియజ్ఞ పశువును పంచభూతాల రూపంలో నైనా నాపునికి ఆంధ్రులకు తోడ్పడి ఆంధ్రరాష్ట్ర స్థాపనకు దోహదమిస్తే మా అర్థశాంతి కలుగుతుంది." (స్వ వి)

ముడిప్రత్తి పర్యవేక్షక సంఘం ఏర్పడాలి

కంట్రోలు జయప్రదం కావడానికి సూచనలు

బొంబాయి, జూలై 29 బ్రిటన్‌లో లాగా ఇచ్చటగూడా ముడి ప్రత్తి పర్యవేక్షక సంఘాన్ని ఒకదాన్ని ఏర్పాటు చేసినప్పుడే ప్రత్తి కంట్రోలుపద్ధతి జయప్రదంగా కొనసాగుతుందని ప్రత్తి పరిశ్రమను గూర్చి బాగా తెలిసినవాళ్లు అంటున్నారు.

ప్రత్తి కంట్రోలు పద్ధతి అమలును గూర్చి, ఈ అమలు జరపడంలో తోచిన లోపాలను గూర్చి బాగా విచారించిన వీరు, ఈ కంట్రోలు సరిగ్గా అమలు జరపడానికి విస్తృతమైన కార్యాచరణ సంక్రాంతం ఒకటి తప్పకుండా వుండాలని భావిస్తున్నారు. స్వతంత్రంగా వ్యవహరించే వీలుగా ఇందుకు ఒకసంఘాన్ని నియమించడం సాధ్యంకాని పక్షంలో ఉత్పత్తిదార్లు, వర్తకులు, మిల్లు యజమాని, ప్రభుత్వం ప్రతినిధులతో చట్టబద్ధమైన ఒక కార్యాచరణ సంఘాన్ని ఏర్పాటు చేయడమే తప్పని సరిగా జరగాలని వీరు వాదిస్తున్నారు. అయితే ప్రభుత్వ వర్గాలవారు ఇండియాకు, ఇంగ్లండుకు ఉన్న తేడాలను పేర్కొని, అట్టి సంఘం అనవసరమంటున్నారు

కంట్రోలు ధరలకు ప్రత్తి దొరక్కపోవడం, అందువల్ల మిల్లులు మూతపడటం మొదలైన సమస్యలను గూర్చి ఒక ప్రముఖ వ్యాపారి ఈ విధంగా అంటున్నారు నిర్ణీత ధరలకు ప్రత్తి దొరికేటట్లు చేయడం ప్రభుత్వానికి అవశ్యకే అసాధ్యమైపోయింది అనేకరకాల ఈ ధరలు నిర్ణీత ధరలను మించిపోయినాయి. నిరుడుగూడా ఇట్లాగే జరిగింది కంట్రోలు ధరలకు ప్రత్తి దొరక్క, ప్రతిరకం ప్రత్తిధర పెరిగిపోయినప్పుడు ప్రభుత్వం ఈ కెడదను గుర్తించింది.

ఇక ఇప్పుడు ఎన్నికలు రానున్న సమయంలో ఈ ధరలు ఇట్లాగే వుంటాయని వర్తకులుగాని, పారిశ్రామికులుగాని భావించడంలేదు. ఓట్లకోసం, ప్రత్తి ధరను ప్రభుత్వం పెంచవచ్చునని వీరు అనుకుంటున్నారు ఎన్నికలు జరగడం ఏమిటి, ప్రత్తిపంట రావడం ఏమిటి ఒకసారేగనుక, ఈ ప్రత్తి ధరలు పెరగడం తథ్యమేనని వీరు భావిస్తున్నారు

ఇక ప్రభుత్వంవారికి, ఒక పర్యవేక్షక సంఘాన్నిగాని, చట్టబద్ధమైన వ్యవస్థనుగాని ఏర్పాటు చేయడం గిట్టకపోతే ఈ క్రింది సూచనలను పాటించడం మంచిదని వారు సూచిస్తున్నారు. (1) ప్రత్తి వర్తకులందరి పట్లా తరతమ భేదరహితంగా ప్రవర్తిస్తూ, అందరికీ ఈ వ్యాపారం చేసుకునే సావకాశం వుండాలి (2) ప్రత్తి నాణ్యాన్ని బట్టి ధర పెట్టి కొనడం జరుగుతోందో లేదో జాగ్రత్తగా పరిశీలిస్తూ వుండాలి. (3) రైతులకు తగిన ధర, వర్తకులకు తగిన లాభం గిట్టేటట్లు చూడాలి (4) వస్త్రాల ధరలను నిర్ణయించడం ప్రత్తియొక్క గరిష్ట మూల్యాన్ని బట్టి గాక, సరాసరి మూల్యాన్ని బట్టి జరగాలి

"క్షామం కంటె క్షామభీతి చెడ్డది"

కేంద్ర ఆహారమంత్రి మున్షీ హెచ్చరిక

కోయంబత్తూరు, జూలై 30 కోయంబత్తూరులో భారత వాణిజ్య మండలి, ఇండియా ప్రభుత్వ ఆహార శాఖా మంత్రిని సన్మానించడానికై చేసిన సభలో ఉపన్యసిస్తూ మున్షీగారు ఇలా అన్నారు "దేశంలో ఉన్న ఆహార ధాన్యాల కొరతను గూర్చి విపరీతములైన వార్తలను అతిశయోక్తులను ప్రచారం చేసివలెడల ప్రజలలో భీభత్సం బయలు దేరుతుంది ధాన్యమును నిల్వచేసి యుంచేవారు ఎక్కువవుతారు ధాన్యం దొంగచాటుగా విశేషంగా నిల్వ అవుటవల్ల ధాన్యం ధర పెరుగుతుంది విదేశాలనుండి దిగుమతి కూడా హెచ్చు ధరలకే చేయవలసి వస్తుంది విదేశాలనుండి తెప్పించగల ధాన్యాన్ని అంతను ప్రభుత్వం తెప్పిస్తోంది దేశంలో వృద్ధి చేయవలసినంత పంటను వృద్ధి చేస్తోంది శాస్త్రీయ మానవ జీవితానికి అత్యావశ్యకమైన నిత్యవస్తువుల ఖర్చులలో నూటికి 65 వంతు భోజనానికి అయ్యేటటువంటి ఆహార ధాన్యముల ఖర్చుగానున్నది. కనుక వీటి ధరలు పెరిగితే, దేశంలో జీవితవ్యయ ప్రమాణం పెరిగి పోతుంది మిగిలిన వస్తువులన్నింటివలెనే పెరిగిపోతాయి ఈ రాష్ట్రంలో ధాన్యం కొరతలేదనుకున్నాడు కాని కంట్రోళ్లను ఎత్తివేయడం ప్రమాదకరం యుద్ధానంతరం. దేశంలో ఇతరంటూన్సు అధికార్లపు అదుపు చిక్కకుండా ధనికులవద్ద రూ. 150 కోట్ల ద్రవ్యముంది కంట్రోళ్లవల్ల కలిగిన అవకాశం చూచుకొని యీ ద్రవ్యవంతులు స్వలాభానికి అట్టి కంట్రోళ్లను దుర్వినియోగం చేస్తున్నారు దేశంలో వర్తక వ్యాపారం పట్టికు సంస్థలవలె (ప్రభుత్వ సంస్థలవలె) కొన్ని సాగుతూ ఉండవచ్చు మరికొన్ని వ్యాపారాలు ప్రయివేటు అవామల సంస్థలుగా సాగుతూ ఉండవచ్చు కాబట్టి వ్యాపార రంగంలో ప్రభుత్వపు కంట్రోలు ప్రభుత్వ నిర్వహణం కొంత ఉండవచ్చు

ఈ వాణిజ్యమండలి పనుదేశంలో మద్రాసు ప్రభుత్వ వ్యవసాయమంత్రి ఏ వి కెట్టిగారు కూడా ఉపన్యసిస్తూ ప్రభుత్వము ఇకముందు చేయదలంచిన వ్యవసాయాభివృద్ధులను వివరించి చెప్పారు.

నేటి సాయంకాలము కోయంబత్తూరు వ్యవసాయ కళాశాల విద్యార్థి సమావేశోత్సవమును ఉపక్రమిస్తూ మున్షీగారు యిలా అన్నారు:

భూదేవి యిచ్చిన ఫలసాయమును మనము అనుభవిస్తున్నాము గాని, తిరిగి సమృద్ధిగా భూమిని సస్యగర్భగా మనము చేయడంలేదు ఎంతమేరకు భూదేవి ఫలితమును మనము అనుభవిస్తున్నామో అంతమేరకు భూదేవికి పంట పండించవలెను ఈ ధర్మంలోపం వల్లనే మనకు ఆహారలోపం కలుగుతోంది జపానులో ఏమాత్రం, జాగా ఇంటి పెరటిలో ఉన్నప్పటికి ప్రతి గృహస్థు ఆ పెరటిలో కూరగాయలు వగైరా పండిస్తాడు మనం కూడా అలా ఎందుకు చెయ్యకూడదు మనకు, ఎక్కువధాన్యం, ప్రత్తి, గోనవార, కెరకు వగైరా పండాలి మనదేశాన్ని బాగుచేయాలంటే వృత్తులను సమృద్ధిగా పెంచాలి. మనము వృత్తులను పూజచేసేవాళ్లం ఆ గౌరవం వృత్తుల మీద మనకు ఎప్పుడూ ఉండాలి

ఆహారనేరాలు

మదరాసు, జూలై 31 జూలై 15 తో అంతమైన పక్షం రోజుల్లో రాష్ట్రంలో 517 ఆహార నేరాలను పరిష్కరించారు రూపాయి మొదలు 500 వరకు జుల్మానా 4 నెలల వరకు శిక్ష విధించారు రసీదు లేకుండా బియ్యం అమ్మి రిజిస్టరులో అమ్మకమును నమోదు చేయనందుకు భీమవరం తాలూకా పెరుమాళ్ల సత్యనారాయణ అనే వానికి రు 500 లు, బియ్యం కొన్నందుకు సరియైన రసీదు లేనందున పెంటపాడు వాస్తవ్యుడు శ్రీ డి శేషనారాయణ అనువారికి రు 200 లు జుల్మానా విధించారు కృష్ణాజిల్లా ఉప్పల కలవగుంటకు చెందిన బియ్యం మర యజమాని రాజులపాటి చిన మస్తానాకు లైసెన్సులేకుండా మిల్ ఆడినందుకు రు 500 జుల్మానా, చెల్లించని యెడల 4 నెలల కఠిన శిక్ష విధించారు.

రెంటచింతల స్టేషన్ దోపిడీ

నర్సారావుపేట, జూలై 28 గుంటూరు మార్కెట్ లైనులోఉన్న రెంటచింతల స్టేషన్‌లో గత సోమవారం నాడు జరిగిన దోపిడి సంఘటనగురించి పల్నాడు తాలూకా డిప్యూటీ కలెక్టరుగారు విచారించివచ్చారు వారిని మా విలేఖరి కలుసుకొనగా, యీ దోపిడీలో 885-9-0 సొమ్మును కమ్యూనిస్టులు అపహరించుకొని పోయినట్లు, స్టేషనరీకార్డులుకొన్ని తగులబెట్టినట్లు ప్రాణహాని ఏమీజరుగనట్లు చెప్పారు. స్థానిక పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు, జిల్లా పోలీసు సూపరింటెండెంటుగారి పర్సనల్ అసిస్టెంటు అగ్రహారం వద్ద విచారణ జరిపారు.

నోటీసు

మద్రాసు స్మాల్ కాజెస్ కోర్టు

దావా నం 2494/51

వాది బి బాలయ్య నాయుడు

ప్రతివాది ఇ వెంకయ్య, కొత్తపల్లి, (చిత్తూరు జిల్లా)

పై దావా రు 1020/- లు ఖర్చులతో రాబట్టుకొనుటకు తేదీ చీఫ్ జడ్జియెదుట 2-8-51 తేది ఉదయము 10-45 గంటలకు వాయిదా వేయ బడినది

పి ఎన్ కోదండపాణి,
వాది అడ్వకేటు,
370, ఎస్ప్లనేడ్, మద్రాసు.

పోలీసు డిపార్టుమెంటు

(ఫైర్ సర్వీస్ బ్రాంచి)

వేలం నోటీసు

అంబ్యులెన్సు MDO 119-V 8

ఫోర్డు 1940-ఏలూరు ఫైర్ స్టేషను వద్ద బహిరంగ వేలములో 10-8-51 తేది ఉదయము 10 గంటలకు అమ్మబడును అమ్మకము నియమములు దినపత్రికముద్రాలనుండి పొందవచ్చును

బి బి శాస్త్రి,
డిస్ట్రిక్టు ఫైర్ ఆఫీసరు,
మచిలీపట్టణము

కావలెను

దిగువ ఉద్యోగములకు వలుకు అడిగల వారిమంది దరఖాస్తులు కావలెను (1) మద్రాసులో జనరల్ యిన్సూరెన్సు డిపార్టుమెంటుకు బ్రాంచి మేనేజరు (2) కెనరా, కేరళ, తిరువాన్కూర్-కొచ్చిన్, కోయంబత్తూరు, నీలగిరీస్ మద్రాసు సిటి, ఆంధ్రదేశపు చీఫ్ ఏజంట్లు:

The Neptune Assurance Co. Ltd., Neptune Bldg, Hornby Road, Fort, Bombay-1

4-8-51 తేది శనివారం గొప్ప ప్రారంభము

చిరకాలం నుండి నిరీక్షించుచున్న హాస్యచిత్రం

సాగయ్

(హిందీ)

నటించినది
ప్రేంనాథ్, రెహానా,
మీనా అభిమాన తారలు
గోపి, యాకూబ్

సంగీతం: సి రామచంద్ర డైరెక్షన్ హెచ్ ఎస్ రవేల్.

అపూర్వమైన వినోదము కలిగించు హాస్యపూరిత సంగీత చిత్రము.

మద్రాసు, వెల్లింగ్టన్ లో

రోజూ 3 ఆటలు మ॥ 3-30, సా 6-30, రా 9-30 గం అవు ఆగస్టు 1 నుండి 1,2 తరగతులకు ఉ 9 గం నుండి మ 1 గంటవరకు బుకింగు చేసుకొనవచ్చును

పన్నెండు నీసాలు కలిగిన క్రొత్త ప్యాకింగులో

జామా ఆయిల్

ప్రతి కేశపెట్టెలోను కంపెనియర్ బాక్సు "జామా ఆయిల్" అనే పేరు నీలం మీద ఉబ్బుగా ఎంబాసు చేసివుండడం చూచుకొని, అసలైన పరుసును మాత్రమే కొనేటట్లు యాధిపరచుకోండి పదేశం, దగ్గులకు జామా ఆయిల్ ప్రతిచోట అమ్మబడుతుంది.

అమర్చంద్ శోభాచంద్

అన్నిరకాల ఫార్మస్యూటికల్ కెమికల్సు, మందుదినుసులు విద్రావణముల డీలర్లు
96 సైనియవ్వ బాయర్ వీధి, పార్థిబాక్, మద్రాస్.

గోపాలం: (ప్రక్క ప్రయాణికునితో) ఎందుచేత మీరు ప్రతి స్టేషనులోను "టీ" త్రాగుతుంటారు.

ప్రయాణికుడు: మీరంటారు ప్రయాణమునేత అలసిపోతుంటారు కాని నేనే...టీ త్రాగి ఉల్లాసముగా యుంటాను. అలసటను పోగొట్టుతుంది. అదుగో! టీ అడుగుతున్నవారిని చూడండి. వారికి టీ వల్ల కలిగే లాభాలు తెలుసును. మీరు ఒక కప్పు తీసుకొని చూడండి.

ఏ